ఆదివారం
05-10-2025
సంపుటి : 22 సంచిక : 15
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

# ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


### ఆత్మనిర్భర భారత్‌కు
## ఐటిఐలు కీలకం

- శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం
- కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ
- బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్








**న్యూఢిల్లీ,** ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు.

## దగ్గు సిరప్‌ల దారుణం

### కేసన్స్ ఔషధాలపై నిషేధం - దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్:** కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు.



### ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా
## ఉండాల్సిందే

ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి
చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం



**న్యూఢిల్లీ,** అమెరికా అధ్యక్షుడుట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్
అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదును పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత

➤ 2వ పేజిలో..

### జపాన్ తొలి మహిళా
## ప్రధానిగా తకైచి

ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు



**న్యూఢిల్లీ,** జపాన్‌కు తొలి మహిళాప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమెఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంత
ర్గత విభేదాల నేపథ్యంలో

➤ 2వ పేజిలో..

### భారీగా నకిలీ మద్యం తయారీ
## గుట్టురట్టు

- దాడులుచేసి తయారీ కేంద్రం గుర్తింపు
- రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం
- నిర్వాహకులపై కేసులు నమోదు



➤ 2వ పేజిలో..

## సంక్షేమ పథకాలపై ఎక్కడైనా చర్చకు సిద్ధం



వైకాపా తీరులో వెనకబడ్డ రాష్ట్రం
బనగానిపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో పాల్గొన్న మంత్రి

2



### ఆటో డ్రైవర్లకు
## ఆర్థిక భరోసా

ఒక్కో డ్రైవర్ ఖాతాలో 15వేలు జమ

గత ప్రభుత్వ హయాంలో ఆటోడ్రైవర్ల వెతలు చూశాం

- అందుకే ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించాం
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్న సిఎం బాబు
- రోడ్ల గుంతలను పూడ్చడంతో ప్రమాదాలు నివారించామన్న పవన్

*ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ఎపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం కళ్యాణ్ శనివారం ప్రారంభించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడి యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉండవల్లి నుంచి ఆటోలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేరుకున్నారు.*



**విజయ** అనంతరం రూ.15వేలు ఆర్థిక సాయాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయాన్నరు. ఆటో డ్రైవర్లందరికీ రూ. 15 వేలు ఖాతాల్లో జమ చేశామని ఆటో డ్రైవర్లకు ఇది నిజమైన పండగని అన్నారు. ఎవరూ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఆన్‌లైన్‌లోనే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. చెప్పినట్లు చేసే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమన్నారు. గతంలో రోడ్ల పరిస్థితుల కారణంగా ఆటో డ్రైవర్ల ఆదాయం అంతా వాహనాల మరమ్మతులకే ఖర్చయ్యేదని.. టిడిపి రోడ్లను బాగుచేయించామన్నారు. చెప్పిన రోజు చెప్పినట్లు పనిచేసే ప్రభుత్వం తమదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని చంద్రబాబు ప్రారంభించారు. లబ్దిదారులకు రూ.436 కోట్లను అందించారు. విజయవాడ ఉత్సవ్ బ్రహ్మాండంగా జరిగింది. ఓజీ సినిమా చూశారు.. దసరా పండగ చేసుకున్నారు. ఇవాళ ఆటో డ్రైవర్ల పండగలో ఉన్నాం. ఏ కార్యాలయానికి తిరగకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతున్న సందర్భమిది. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదు. 2024 ఎన్నికలు నా చరిత్రలో ఎప్పుడూ చూడనిది. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిపించారు. ఇప్పుడు మంచి ప్రభుత్వం మంచి పనులు చేస్తోంది. 15 నెలల మా పాలనలో ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. పింఛన్ల మొత్తాన్ని భారీగా పెంచి ఆదుకుంటున్నాం. పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు పెడుతున్న ఏకైక ప్రభుత్వమిది. ఇప్పుడు రోడ్లు బాగుపడ్డాయి. ప్రయాణాలకు ఇబ్బంది లేదు. ఉచిత ప్రయాణ సౌకర్యంతో మహిళలు సంతోషంగా ఉన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. ఆటో డ్రైవర్లలో చాలా మంది పేద వాళ్లే ఉంటారు. ఏడాదికి రూ. 15 వేలు ఇస్తే.. వారికి కొంత ఊరటగా ఉంటుంది. రోడ్లన్నీ అధ్వానంగా తయారైనా అదే ధోరణి. గతుకుల రోడ్లతో డ్రైవర్లు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ గతుకులే గతుకులు.. మన ప్రభుత్వంలో ఎప్పుడూ ఆ పరిస్థితి రానివ్వం. మీకు ఎక్కడా వేధింపులు ఉండవు. జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. కానీ, ఒక్కటే

➤ మిగతా 2వ పేజిలో..

### నక్సల్స్‌తో చర్చల
## ప్రసక్తే లేదు

- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే
- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది
- అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం
- జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా



**రాయ్‌పూర్:** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే

2వ పేజిలో..

## మరోమారు హైడ్రా దూకుడు

- కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత
- హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా
- దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి






**హైదరాబాద్,** భాగ్యనగరంలో హైడ్రాఅధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లోహైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలనుకూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ

2వ పేజిలో..

### ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో
## పిడుగులతో వర్షం

- హెచ్చరిక జారీ చేసిన విపత్తు నిర్వహణ సంస్థ
- పలు జిల్లాల్లో వర్షంతో ఏరులైన వరద
- తిరుమలలో భారీ వర్షం..తడిసి ముద్దయిన భక్తులు
- పీలేర్లులో అత్యధిక వర్షపాతం నమోదు

**అమరావతి** ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని రెడ్ అలర్ట్, అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నాగావళి నది ఉద్ధృతి వల్ల పార్వతీపురం



Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

ninadam.in

# జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలే కపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమె ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4 లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భంగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

- *రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు*
- *భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంలో ఆలస్యం*
- *మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి*

**నల్లగొండ:** రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు కు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం, పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా.. ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518 కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని, జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ము ఖ్య మంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు.

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా

గుర్తు పెట్టుకోవాలి. తిరిగేటప్పుడు మీ కదలికలన్నీ సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయి. ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దని కోరుతున్నా. అప్పుడు లా అండ్ ఆర్డర్ బాగుంటుంది. మీ జీవితాలే కాకుండా.. పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. మంచి చేయడమే మా పని. దేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సుమారుగా 750 సేవలను నేరుగా అందిస్తున్నాం. సాంకేతికతను ప్రజల కోసం ఉపయోగిస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. అందరికీ అందిస్తున్నాం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం సాగుతోంది. జీఎస్టీ సంస్కరణలతో సూపర్ సేవింగ్స్. దసరా, దీపావళి, సూపర్ సిక్స్, సూపర్ జీఎస్టీ. గత ఐదేళ్ల విధ్వంసం నా జీవితంలో చూడలేదు. దుర్మార్గులు రాజకీయాల్లో ఉంటే అభివృద్ధి శూన్యం. దుష్ట శక్తులు రాకుండా ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రోడ్లను పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్ల భవిష్యత్ గురించి ఆలోచించామని.. ఆటో డ్రైవర్లను నిర్లక్ష్యం చేయొద్దని భావించి.. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఆటో కార్మికులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చా మన్నారు. ఒక్కో డ్రైవర్‌కు రూ. 15 వేలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలన్నారు. గ్రామస్థాయి నుంచి దేశ రాజకీయాలన్నీ ఆటో డ్రైవర్లే చర్చిస్తుంటారని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు. ఆనాడు ఎన్టీఆర్ ఖాకీ డ్రెస్సు

వేసుకుని చైతన్యరథంపై పర్యటిం చారు. ఇంట్లో ఎన్ని ఇబ్బందులున్నా నవ్వుతూ పలకరిస్తారు ఆటో డ్రైవర్లు. నేను కూడా ఆటో వెనుక కొటేషన్లు చదువుతూ ఉంటా. అవి చదువుతూ ఉంటే వారి మనస్సు ఏంటో అర్థమవుతుంది. ఆటోలో ఏ వస్తువు మరిచి పోయినా పోలీసులకు ఇస్తారు. యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చిన ట్లుగా ఆటో డ్రైవర్లను ఆదుకొనేందుకు ముందుకొచ్చాం. కూటమి ప్రభు త్వం రాగానే గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించాం. రూ. 2 వేల కోట్లు ఖర్చు పెట్టి గుంతలకు మరమ్మతులు చేశాం అని లోకేశ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత-కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ఉాష్ట్ర ప్రభుత్వం

'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# భారీగా నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు

**మదనపల్లి:**అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. భారీ ఎత్తున మద్యం తయారు చేస్తున్న యూనిట్‌ను పట్టుకున్నారు. నకిలీ మద్యంతో రెడీగా ఉన్న వాహనాన్ని సీజ్ చేశారు. సీసాల మీద ఉన్న లేబుళ్లను స్కాన్ చేయడం తో.. అక్రమ మద్యం తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే దాడులు నిర్వహించి.. రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు కలిసి ములకలచెరువు కనుగొండ ఆర్చి ప్రాంతంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. పలు ప్రభుత్వ మద్యం దుకాణాలు సహా.. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దతిప్ప సముద్రం మండలంలో ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నకిలీ మద్యం తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్నారు. 15 వేల నకిలీ మద్యం సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1,500 లీటర్ల ÷-లబెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, మూతలు, స్టిక్కర్లు, తయారీ పరికరాలు, ఇతర సామగ్రితోపాటు సరఫరాకు

వినియోగిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడులోని కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, ఆనందన్, ఒడిశా బ్రహ్మపుర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన సయ్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజును అదుపులోకి తీసుకున్నారు. నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు, రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. జనార్దన్‌రావు, రాజు, ములకల చెరువులోని రాక్ స్టార్ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో వర్షం

మన్యం జిల్లా, పాలకొండ డివిజన్, జియ్యమ్మవలస మండలం బాసంగి నిర్వాసిత గ్రామం ముంపునకు గురైంది. దీంతో ఇళ్లు, పాఠశాల తరగతి గదుల్లో నీరు చేరి గ్రామస్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితియ నెలకొంటోంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి సమస్యలు తెలుసుకోడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, అధికారులు నిర్వాసిత గ్రామాలను పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాలో భారీ వర్షాలకు నాగావళి నది ఉప్పొంగింది. సిగడం మండలంలోని బొడ్డేపల్లి రైల్వే అండర్‌పాస్‌లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో శ్రీకాకుళం-తాడివలస వెళుతున్న ఓ ఆర్టీసీ బస్సు వరద నీటిలో చిక్కుకుంది. బస్సు ఇంజిన్ ఎంతకీ స్టార్ట్ అవకపోవడంతో జేసీబీ సాయంతో బస్సును వరద నీటి నుంచి బయటకు తీశారు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఏటా వర్షాకాలంలో రైల్వే అండర్‌పాస్ లోకి వరద నీరు చేరుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వరద ప్రవాహం ఊరును చుట్టుముట్టడంతో రాకపోకలు సాగించేందుకు ఆ గ్రామస్థులకు తాడే దిక్కైంది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో కురిసిన భారీ వర్షాలతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరద ప్రవాహంతో శివరాంపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్డుపై భారీగా వరద నీరు చేరడంతో.. స్థానికులు తాడు సాయంతో వరదలో ఈదుకుంటూ ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలుచోట్ల రహదారులు జలమయం అయ్యాయి. మధురానగర్, సత్యనారాయణపురం, అశోక్ నగర్, ఎమ్మార్ పల్లి, వైకుంఠపురం, వెస్ట్ చర్చి, ఎన్టీఆర్ కూడలి, కొర్లగుంట, లీలామహల్ కూడలితో పాటు పలు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపైకి చేరింది. పలుచోట్ల మ్యాన్‌హోల్స్ పొంగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షానికి కాలువలు పొంగి పొర్లుతున్నాయి. తిరుమలలో శనివారం వేకువజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఉరుములు, మెరుపులతో కూడిన వాన రావటంతో దర్శనానంతరం గదులు, లడ్డూ విక్రయాశాలకు వెళ్లేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్ష ప్రభావంతో తిరుమల కొండపై చలి తీవ్రత పెరిగింది. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్‌లోకి భారీగా వరద నీరు చేరింది. బస్టాండ్ ఆవరణలో మోకాళ్ల లోతు వరకు వాన నీరు చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల్లోకి సైతం వాన నీరు చేరింది. దీంతో ప్రయాణికులు కుర్చీల్లో కూర్చోలేకపోతున్నారు. శనివారం ఉదయం పీలేరు పట్టణంలో 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# ఆటో డ్రైవర్లు ఆపద్బాంధవులు

## ఏ పనికైనా ఆటోలో వెళ్లాల్సిందే - ఆటో వెనక కొటేషన్లు అద్భుతమన్న లోకేశ్

**విజయవాడ:** ఆటో డ్రైవర్‌ల మౌత్ పబ్లిసిటీకి వైనాట్ 175 అని అన్న వారిని 11కి దించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డ్రైవర్‌గా నందమూరి తారక రామారావు, బాలయ్య, పవన్ కళ్యాణ్‌లు కూడా నటించారని గుర్తుచేశారు. 'ఆటో వెనుక ఉన్న కొటేషన్లు నేను ఎప్పుడు చదువుతాను. వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు... మొక్కనాటితే వర్షం దాని వల్ల కురుస్తుందని ఒక ఆటో డ్రైవర్ చెప్పారు... అందరూ బావుండాలి అందులో నేనుండాలి అని ఆటో డ్రైవర్ అనుకుంటారు' అని మంత్రి వెల్లడించారు. ఆటోలో బ్యాగ్ మర్చిపోతే ఆటోడ్రైవర్‌లు వాటిని జాగ్రత్తగా పోలీసులకు అప్పగిస్తారని లోకేష్ చెప్పారు. అంతేకాకుండా.. 'అప్పు చేసి కొన్నా ... నన్ను చూసి ఏడవద్దు' అంటూ కొన్ని కామెడీ కొటేషన్లు కూడా ఆటోల వెనక రాస్తారన్నారు. యువగళం అప్పుడు ఆటో డ్రైవర్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. ఆటో చార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేసి వారికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. గుంతలు లేకుండా చూడడం ద్వారా ఆటో ప్రమాదాలు నివారించామని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలో కుడిచేత్తో రూ.10 వేలు ఇచ్చి ఎడమ చేత్తో రూ.20 వేలు గ్రీన్ టాక్స్ రూపంలో లాగేశారని మండిపడ్డారు. మహిళలను కించపరిచేలా రోజా మాట్లాడారని... దానిపై రోజా వద్దకు హమీద్ భాషా వెళ్లాలనుకున్నారని.. అయితే ఆయన ఆటోను పోలీసులు సీజ్ చేశారని తెలిపారు. ఆయన్ను ఆదుకోవాలని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. పేదవాడి కారు ఆటో... చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే బస్సు, రైలు ఎక్కాలన్నా ఆటోలు ఉండాల్సిందే అని తెలిపారు. కార్మికులు డ్రైవర్లు తమ వాహనాలకు పూజ చేస్తారన్నారు. దసరా పండగ అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల అకౌంట్‌లలో రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు మంత్రి. సుమారు 3 లక్షల మందికి ఇస్తున్నామని.. మెరుగైన సర్వీసు అందజేయాలని.. అప్పుడే మంచి మార్కెట్ వస్తుందని సూచించారు.

# దగ్గు సిరప్‌ల దారుణం

ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య-ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.

# మరోమారు హైడ్రా దూకుడు

కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలువ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# సంక్షేమ పథకాలపై ఎక్కడైనా చర్చకు సిద్ధం

నంద్యాల : సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమేనని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి పేర్కొన్నారు.

# అసోం గాయకుడు జుబిన్ మృతి

- విషం ఇచ్చి చంపారన్న ఆరోపణలు
- ఆ కోణంలో పోలీసుల దర్యాప్తు

గౌహతి: అస్సాంకు చెందిన ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ ఇటీవల సింగపూర్‌లో ప్రమాదవశాత్తూ మరణించిన సంగతి తెలిసిందే. ఆయన మృతిపై అనుమానాలు వ్యక్తమవుతోన్న వేళ ఈ కేసు కీలక మలుపు తిరిగింది. జుబీన్‌కు విషమిచ్చి ఉంటారని ఆయన బ్యాండ్‌మేట్ శేఖర్ జ్యోతి గోస్వామి సంచలన ఆరోపణలు చేశారు. గాయకుడి మేనేజర్, ఫెస్టివల్ ఆర్గనైజేషన్ ఈ కుట్రకు పాల్పడి ఉంటారని ఆరోపించారు. జుబీన్ మృతిపై అస్సాం పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో పలువురు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. జుబీన్ బ్యాండ్‌మేట్ గోస్వామి కూడా విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగానే సంచలన ఆరోపణలు చేశారు. సింగపూర్‌లో జుబీన్‌తో కలిసి ఆయన మేనేజర్ సిద్ధార్థ్ శర్మ ఒకే హోటల్‌లో ఉన్నారు. యాట్ ట్రిప్‌లో గాయకుడికి ప్రమాదం జరిగిన తర్వాత శర్మ తీరు అనుమానాస్పదంగా కన్పించింది. సముద్రం మధ్యలో ఆ విహార నౌకను మేనేజర్ బలవంతంగా తన నియంత్రణలోకి తీసుకున్నారు. అంతకుముందు మా అందరికీ డ్రింక్స్ తీసుకురావొద్దని అస్సాం అసోసియేషన్ (సింగపూర్) సభ్యుడు, ఎన్ఆర్ఐ తన్మోయ్‌కు చెప్పారు. సిద్ధార్థ్ శర్మనే స్వయంగా డ్రింక్స్ తీసుకొచ్చారని గోస్వామి తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఇక, జుబీన్ గార్గ్ మునిగిపోతున్న సమయంలోనూ శర్మ 'అతన్ని వెళ్లనివ్వండి' అంటూ అరవడం తనకు వినిపించిందని గోస్వామి వెల్లడించారు. గార్గ్ శిక్షణ పొందిన స్విమ్మర్ అని, తనతో పాటు ఎంతోమందికి స్విమ్మింగ్‌లో కోచింగ్ ఇచ్చారని పేర్కొన్నారు. ఆయన ఈత కొడుతూ నీట మునిగి చనిపోయే ఆస్కారమే లేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మేనేజర్ శర్మతో కలిసి ఈవెంట్ ఆర్గనైజర్ శ్యామ్‌కాను మహంత ఈ కుట్రకు పాల్పడి ఉంటారని గోస్వామి ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే వారు జుబీన్‌కు విషమిచ్చి ఉంటారని అన్నారు. ఆ తర్వాత దాన్ని ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి ఉంటారని ఆరోపించారు. జుబీన్ నోరు, ముక్కు నుంచి నురగ వస్తున్నప్పుడు కూడా మేనేజర్ ఏమాత్రం కంగారు పడలేదని అన్నారు. వెంటనే వైద్య చికిత్స అందించకుండా ఆలస్యంగా చేశారని పేర్కొన్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే జుబీన్ మృతి కేసులో మేనేజర్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఆయనపై నాన్‌బెయిలబుల్ అభియోగాలు నమోదు చేశారు.

# ఎర్రగడ్డ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

## ● జూబ్లీహిల్ ఉప ఎన్నికల్లో గెలిపించాలన్న పొన్నం

**హైదరాబాద్, అక్టోబర్4:** కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎలా గెలిపించారో.. జూబ్లీహిల్స్ లోనూ గెలిపించాలని కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్ధేశం చేశారు . జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి తీసుకున్నారని.. కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ ఎర్రగడ్డ డివిజన్ లో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రగడ్డ డివిజన్ లోని 2.16 కోట్ల రూపాయల వ్యయంతో నటరాజ్ నగర్, శంకర్‌లాల్ నగర్, ఛత్రపతి శివాజీ నగర్ వద్ద అఅ రోడ్లు వేయడం / నటరాజ్ నగర్, బంజారా నగర్, కమ్యూనిటీ హాల్‌ల పునరుద్ధరణ కు శంకుస్థాపన పనులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మీర్జా రహమత్ బెగ్ ఖాద్రి ,మీర్జా రియాజ్ హాల్ హాసన్ ఎఫండీ, కౌసర్ మొహినుద్దీన్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ ,ఃూర్పొరేటర్ సీఎన్ రెడ్డి ,నవీన్ యాదవ్, అజారుద్దీన్,జోనల్ కమిషనర్ హేమంత్ ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.ఎర్రగడ్డ డివిజన్ లో 2.16 లక్షల రూపాయల తో సీసీ రోడ్లకు / కమ్యూనిటీ శంకుస్థాపన చేశామని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు. 54 లక్షల రూపాయలతో మురుగు నీటి కాలువల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నాం. పక్కన ఉన్న స్థలం ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్క్ ఏర్పాటు చేసుకుంటున్నాం..రేపటి



నుండి పనులు ప్రారంభం అవుతాయని.. వాకింగ్ ట్రాక్ ,పిల్లల గేమ్స్ తదితర ఏర్పాటు చేస్తారు..అధికారులకు ఇప్పటికే ఆదేశించామన్నారు. డ్రింకింగ్ వాటర్ ,శానిటేషన్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లో 60 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు. కొంత మంది పిల్లలను తీసుకొచ్చి సానుభూతి తో ఓట్లు అడగాలని చూస్తున్నారు..ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారు. కంటోన్మెంట్ ఎన్నికల మాదిరి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు..అధికార కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఇక్కడ కూడా డబుల్ బెడ్ రూం లు పంపిణీ చేస్తున్నామని.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి జోడెద్దుల మాదిరి పని చేస్తుందని ఆయన అన్నారు.

# అమెరికాలో దుండగుడి కాల్పులు

## హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి

## సిఎం రేవంత్ దిగ్భ్రాంతి..హరీష్ రావు పరామర్శ



**హైదరాబాద్, అక్టోబర్4:** అమెరికాలో దారుణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పుల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు.బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఉన్నత స్థానంలో ఉంటాడనుకున్న కుమారుడు ఇక లేడన్న విషయం తెలిసి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదన చూసి గుండె తరుక్కు పోతోందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రశేఖర్ మృతిపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతడి మరణం ఆవేదన కలిగించిందన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందనిహామీఇచ్చారు. చంద్రశేఖర్ భౌతికకాయాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు.

# పదేళ్లు ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించారు

## - హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, అక్టోబర్4:** పదేళ్ల పాటు ప్రభుత్వాస్పత్రులను గాలికి వదిలేసి ఇప్పుడు మాకు పాఠాలు చెబుతున్నారని, ఎన్ని కుప్పిగంతులు వేసినా జూబ్లీహిల్స్ ప్రజలు హరీష్ రావు, కేటీఆర్‌లను పట్టించుకోరని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వాతావరణం దగ్గరపడుతున్న తరుణంలో బీఆర్ఎస నేత హరీష్ రావు చర్యలపై ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రులను ఎందుకు నిర్మించలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలని ఆదిశ్రీనివాస్ అన్నారు. అధికారం పోవడానికి ఏడాది ముందు టిమ్స్ హాస్పిటల్ కోసం టెండర్లు పిలిచారు. కానీ మా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వీటిపై ప్రత్యేక దృష్టి సారించడంతో 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని అన్నారు. కొత్తపేట టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం విషయంలో హరీష్ రావు ఆరోపణలు నిజం కాదని ఆయన తేల్చారు. విదేశాల నుంచి ఆధునిక వైద్య పరికరాలు రావాల్సి ఉండటంతో కొంత సమయం పడుతోంది. కానీ పేరు కోసం హడావుడిగా ప్రారంభం చేయాలని మాకు ఉద్దేశం లేదు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతోనే ప్రజలకు అందించబోతున్నాం అని వివరించారు. ఉస్మానియా వర్షాల్లో మునిగిపోయినా బీఆర్ఎస్ పట్టించుకోలేదు. కానీ మా సీఎం గోషామహల్‌లో ఆధునిక సౌకర్యాలతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టు సంస్థ ఇప్పటికే పనులు మొదలుపెట్టిందని చెప్పారు. అలాగే వరంగల్‌లో ఎంజిఎం ఆస్పత్రి నిర్మాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా



పర్యవేక్షించినట్లు తెలిపారు. త్వరలోనే ఆ ఆస్పత్రిని కూడా ప్రారంభించబోతున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీని మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీనే. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్లాది రూపాయలను పేదలకు అందిస్తున్నాం అని గుర్తు చేశారు.

# స్థానిక ఎన్నికలపై బిజెపి దృష్టి

## జూబ్లీహిల్స్ అభ్యర్థి కోసం త్రీమెన్ కమిటీ

**హైదరాబాద్, అక్టోబర్4:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమతమ కార్యాచరణను రూపొందించు కుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈనెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుండగా.. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. ఈనెల 5లోగా ప్రతీ స్థానానికి ముగ్గురు పేర్లను ఇవ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు.. పార్టీ నాయకులను ఆదేశించారు. జట్పీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత రాష్ట్ర కమిటీకే ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక బాధ్యత జిల్లా పార్టీ కోర్ కమిటీలకు అప్పగించనున్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కూడా సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థి ఎంపికపై బీజేపీ కసరత్తు చేస్తోంది. దీని కోసం ముగ్గురు సభ్యులుతో కమిటీని బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే ధర్మరావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుకు చోటు దక్కింది. ఈనెల 9వ తేదీన స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు జిల్లాల్లో పార్టీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరిస్తోంది. గ్రామస్థాయి నుంచి గెలుపు గుర్రాలపై దృష్టి సారించింది.

# మరిన్ని ప్లాట్లను విక్రయించనున్న హౌజింగ్ బోర్టు

## ఈ నెల 6 నుండి 20 వరకు వివిధ ప్రాంతాల్లో వేలం

**హైదరాబాద్, అక్టోబర్4:** తెలంగాణ హౌసింగ్ బోర్డు మరిన్ని ప్లాట్ల విక్రయానికి సిద్ధం అయ్యింది. ఈ నెల 6 నుండి 20 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 100 ప్లాట్ల వేలాన్ని నిర్వహించనుంది. గత నెలలో ఈ వేలానికి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ భూముల వేలం మేడ్చల్, ఐఖఊః, నాంపల్లి, నిజామాబాద్, గద్వాల, సదాశివపేట, రావిర్యాల వంటి ప్రాంతాల్లో జరుగుతుంది. వేలంలో రెసిడెన్షియల్, కమర్షియల్, ఓపెన్ ప్రతి ప్లాట్‌కు ప్రత్యేకంగా రిజర్వ్ ప్రైస్ నిర్ణయించబడింది. తగిన రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత ఓ‌ఃఅ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా వేలం జరగనుంది. హౌసింగ్ బోర్డు అంచనా ప్రకారం, ఈ భూముల వేలం ద్వారా సుమారు 200 నుండి 300 కోట్ల రూపాయల వరకు ఆదాయం రావొచ్చు. ఈ విధంగా రాష్ట్రానికి అదనపు రాబడి వచ్చినట్టే, పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కూడా వేగవంతం అయ్యే అవకాశం ఉంది. ప్లాట్ల వేలం ద్వారా జనరేటెడ్ రెవెన్యూని వివిధ సివిల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులలో వినియోగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్త హౌసింగ్, రోడ్డులు, పార్కులు, కమ్యూనిటీ సెంటర్లు వంటి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అధికారులు తెలిపారు.

# లోతుకుంటలో అగ్నిప్రమాదం

## ఆరుదుకాణాలు అగ్నికి ఆహుతి

**హైదరాబాద్, అక్టోబర్4:** సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధి లోతుకుంట వద్ద ఓ దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. లోతుకుంట ప్రధాన రహదారి పక్కనే ఉన్న సైకిల్ దుకాణంలో చెలరేగిన మంటలు ఇతర దుకాణాలకు వ్యాపించడంతో అగ్నిప్రమాద తీవ్రత పెరిగింది. ఈ అగ్ని ప్రమాద ఘటనలో ఆరు దుకాణాలు దగ్ధం కాగా ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సకాలంలో ఘటన స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దుకాణాలలో అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం సంభవించి ఇతర దుకాణాలకు మంటలు వ్యాపించినట్లు అగ్నిమాపక అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

# లండన్‌లో గుండెపోటుతో తెలంగాణ యువకుడు మృతి

**జగిత్యాల, అక్టోబర్4:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఏనుగు మహేందర్‌రెడ్డి(26) లండన్‌లో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన రెండు సంవత్సరాల క్రితం పీజీ చేసేందుకు లండన్ వెళ్లి ఇటీవలే పూర్తి చేశారు. వర్క్ వీసా కూడా వచ్చింది. మహేందర్ తండ్రి రమేశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. యువకుడి మృతి పట్ల ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేఆదిశ్రీనివాస్,పలువురు ప్రజా ప్రతినిధులు సంతాపం తెలిపారు.

# అన్నదాన కార్యక్రమం వద్ద ప్రమాదం

## మరుగుతున్న గంజి పడి చిన్నారులకు గాయాలు

## హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**విశాఖపట్టణం, అక్టోబర్4:** అన్నదాన కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి మీద పడి 16 మంది చిన్నారులతో సహా మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన విశాఖలోని జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలావున్నాయి. శనివారం దుర్గాదేవి మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు వచ్చారు. ఈ నేపథ్యంలోనే వంట చేస్తున్న ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. మరుగుతున్న గంజి 16 మంది చిన్నారులు, మహిళలపై పడింది. ఆ నొప్పి తట్టుకోలేక వారంతా విలవిల్లాడారు. గట్టిగా కేకలు పెట్టారు. అక్కడ ఉన్న వారు వెంటనే గాయపడ్డ వారిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో ఫోన్‌లో మాట్లాడారు. ఇక, గాయపడ్డ వారిలో ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నారు. మిగిలిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర గాయపడ్డ చిన్నారులను విశాఖ కేజీహెచ్‌కు వెళ్లి పరామర్శించారు.

# జంట జలాశయాలకు భారీగా వరదనీరు

## మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల

## అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక

**హైదరాబాద్, అక్టోబర్4:** ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

# పేటబషీరాబాద్ యువతి ఆత్మహత్య

## పెదనాన్న శ్రీనివాస్ అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు

**హైదరాబాద్, అక్టోబర్4:** హైదరాబాద్ నగరంలోని పేట్ బషీరాబాద్ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య ఘటనలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో మృతురాలి పెదనాన్న శ్రీనివాస్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఫైనాన్స్ వేధింపులతో పాటు, తమ పెద్దనాన్న శ్రీనివాస్ అప్పు తీర్చాలని వేధిస్తున్నాడని శుక్రవారం ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆరు నెలల క్రితమే విద్యార్థిని తండ్రి మరణించాడు. తండ్రి చనిపోయిన తర్వాత 5 స్టార్ ఫైనాన్స్ వాళ్ళు అప్పు చెల్లించాలని పెదనాన్న మీద ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో పెద్దనాన్న తమను డాక్యుమెంట్ల కోసం వేధిస్తున్నాడంటూ చనిపోయే ముందు మృతురాలు సూసైడ్ నోట్‌లో పేర్కొంది. 'రోజూ మా పరువు పోతుంది, అమ్మ ఒక్కతే ఇన్ని అప్పులు చెల్లించలేదు. అందుకే చనిపోతున్నా' అంటూ సూసైడ్ నోట్ రాసింది. లెటర్‌లో పెద్దనాన్నపై ఆరోపణలు చేయడంతో శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# ముత్తుకూరులో ఆటోలతో ర్యాలీ

## డ్రైవర్లకు చెక్కులు అందచేసిన సోమిరెడ్డి



**నెల్లూరు, అక్టోబర్4:** నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం ఏపీ జెన్కో రోడ్డు సెంటర్ నుంచి ముత్తుకూరు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆపై ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు ఎమ్మెల్యే. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేసిందని అన్నారు. ఆటో డ్రైవర్ల కొరకు ప్రత్యేకంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 2,651 లబ్దిదారులకు 3.97 కోట్లు అందించడం జరిగిందన్నారు. వైసీపీ హయాంతో పోలిస్తే పెరిగిన లబ్దిదారులు జిల్లాలో 18902 మందికి రూ.28.35 కోట్ల లబ్ది చేకూరిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కొంత ఆదాయం కోల్పోయిన ఆటోడ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. వైసీపీ పాలనలో కేవలం రూ.10 వేలు చొప్పున 16596 మందికి వాహనమిత్ర పథకం అమలు చేశారన్నారు. అప్పట్లో కేవలం రూ.16.51 కోట్లు అందించగా, ఇప్పుడు రూ.28.35 కోట్లు అందించడం జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు జిల్లాలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. జిల్లాలో 17,406 మంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.26.10 కోట్లు పంపిణీ జరిగిందని మంత్రి ఆనం వెల్లడించారు.

# సంపాదకీయం

## కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈల నేతల్ల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

◆ ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి ◆ చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం



**న్యూఢిల్లీ, అక్టోబర్4:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్- చైనాల మధ్య విమాన రాకపోకల పున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్- చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా- గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్- ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ -ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ-గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ-షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ- ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు- ఢిల్లీ, గ్వాంగ్జౌ- కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. ÷ూగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్- చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై -ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

## జపాన్ తొలి మహిళా ప్రధానిగా తకైచి

### ఆమె ఎన్నికల లాంఛనమే అంటున్న పరిశీలకులు



**న్యూఢిల్లీ, అక్టోబర్4:** జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగ తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. తాజా రాజకీయ పరిస్తితుల్లో ఆమె ఎన్నిక లాంఛనమే కానుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఈక్రమంలో తదుపరి ప్రధానిగా తకైచి బాధ్యతలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించనున్నారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. ఇక, దేశ తదుపరి ప్రధానిని ఎన్నుకునేందుకు జపాన్ పార్లమెంటు అక్టోబరు 15న ఓటింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ తెలిపింది. తాజాగా మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమిని ఆమో ఓడించారు. 64 ఏళ్ల తకైచి 1993లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఈ గెలుపు తనకు సంతోషం ఇవ్వడం కంటే.. బాధ్యతను పెంచిందని ఈసందర్భంగా తకైచి పార్టీ సభ్యులతో పేర్కొన్నారు.

## దగ్గు సిరప్‌ల దారుణం

### - కేసన్స్ ఔషధాలపై నిషేధం - దర్యాప్తునకు ఆదేశించిన రాజస్థాన్ ప్రభుత్వం

**జైపూర్, అక్టోబర్4:** కలుషితమైన దగ్గు సిరప్‌ల వల్ల మధ్యప్రదేశ్‌లో 9 మంది, రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. దీంతో దేశవ్యాప్తంగా దగ్గుమందులపై ఆందోళన మొదలయ్యింది. అయితే తమ మందుల్లో విషకారకాలు లేవని సదరు ఫర్మా సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలు పాటించని మందుల కంపెనీపై చర్యలు తీసుకుంది. జైపూర్‌కి చెందిన కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసిన మందుల పంపిణీని ప్రభుత్వం నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ స్పందించారు. చిన్నారుల మృతుల ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తదనుగుణంగా వారిపై కఠినమైన చర్యల్ని తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమస్యపై విచారణకు ఆయన నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ ఘటనపై ఆ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖా మంత్రి గజేంద్ర సింగ్ కూడా విచారణకు ఆదేశించారు. ఈ కేసన్స్ ఫార్మా కంపెనీ తయారు చేసే 19 మందుల సరఫరాను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వైద్య-ఆరోగ్య శాఖ నిలిపివేసిందని అధికారులు తెలిపారు. దీంతోపాటు డెక్స్ట్రోమెథోర్ఫాన్ కలిగిన అన్ని ఇతర దగ్గు సిరప్‌ల పంపిణీని కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిలిపివేశారు. అక్రమ పద్ధతిలో ఔషధ ప్రమాణాలను నిర్ణయించే పక్రియను ప్రభావితం చేశారనే ఆరోపణలపై ఆ కంపెనీ డ్రగ్ కంట్రోలర్ రాజారామ్ శర్మను వైద్య ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలకు డెక్స్ట్రోమెథోర్ఫాన్ సిరప్ ఇవ్వకూడదని కేంద్ర ప్రభుత్వం 2021లో అడ్వైజరీ జారీ చేసిందని తాజాగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గాయత్రి రాథోడ్ తెలిపారు. ఇదిలా ఉండగా.. కేసన్స్ ఫార్మా కంపెనీ నాణ్యతా ప్రమాణాలను పాటించదని రాజస్థాన్ మెడికల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఎంఎస్‌సిఎల్) గతంలోనే నిర్ధారించింది. 2012లో పదివేలకు పైగా కేసన్స్ ఫార్మా ఔషధాల నమూనాలను పరీక్షిస్తే.. వాటిలో 42 మందుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించలేని ఆర్ఎంసిఎస్‌సిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పుఖ్రాజ్ సేన్ తెలిపారు.






## భాగ్‌సవారితో ముగిసిని బ్రహ్మోత్సవ వేడుక

**తిరుమల, అక్టోబర్4:** శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శు క్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.



# శ్రావణ్ కుమార్‌కు విజయదశమి నంది పురస్కారం

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రతిక బతుకమ్మ పండుగ మరియు విజయదశమి సంబరాల సందర్బంగా భువన సుస్వర మ్యూజిక్ అకాడమీ హన్మకొండ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ హన్మకొండ వేదికగా విజయదశమి 2025 నంది పురస్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తొర్రూరు నివాసి ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ పారిపల్లి శ్రావణ్ కుమార్ కు విజయదశమి నంది పురస్కారం 2025 అందచేశారు.కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఈవెంట్స్ ని తనదైన శైలిలో విజయవంతం చేసి



మిమిక్రీ కళాకారుడిగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి కొత్త కళాకారులకు తన ఈవెంట్ ఆర్గనైజషన్ లో అవకాశం కల్పిస్తున్న ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ కళారత్న శ్రావణ్ కుమార్ కీ నంది పురస్కారం అందచేస్తున్నట్టు భువన సుస్వర మ్యూజిక్ అకాడమీ సంస్థ నిర్వాహకురాలు కుమారి భువన అన్నారు.ఈ సందర్బంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కళరంగంలో చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి, తన కళాను గుర్తించి నంది పురస్కారం అందచేసిన భువన మ్యూజిక్ అకాడమీ వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో అకాడమీ కార్యదర్శి సింగర్ చోటు ఉపాధ్యక్షులు తురుపతయ్య, రాంనర్సింహులు, వాణి శ్రీ, కోశాధికారి జ్యోతి గౌరవ సలహాదారులు సీతలా రాఘవేందర్, ఉపేందరం మహేశ్వరం,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలు జారి పడ్డ వ్యక్తి మరణించాడు

**ధర్మారం, అక్టోబర్, 4 (ది క్రైమ్ న్యూస్):** సీత ఫలాల కోసమని భూమయ్య అనే వ్యక్తి కొమ్మకు కాయలు తెంపుతు కాలు జారి పడి మరణించగా నర్సింగాపూర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది, పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి భూమయ్య ముదిరాజ్ (54) ఈ రోజు ఉదయం భీముని గుట్టకు సీత ఫలాలా కోసం పోయి చెట్టు కొమ్మకు ఉన్న కాయలకోసం బండ పైకి ఎక్కి తెంపుతున్న క్రమంలో కాలు జారి పడి మరణించినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు భూమయ్యకు భార్య ఇద్దరు కూతుళ్లు రమ్య, మానస ఉన్నారు. నిరుపేద కుటుంబం ఇంటి పెద్దను కోల్పోవటం వలన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరయ్యారు.



# సాదా సీదాగా...సరదాగా కాసేపు....



**రామగిరి, అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్):-** సాధారణంగా రాజకీయ నాయకులు ప్రజల్లోకి వస్తే ఎప్పుడు బిజీగా గడుపుతారు. ఇక ప్రతిపక్ష హోదా ఉంటే మాత్రం క్షణం తీరిక ఉండదు...ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉండాల్సి ఉంటుంది... కొద్దిసేపు ఎక్కడైనా సరదాగా ఉండేందుకు ప్రయత్నించినా సమయం దొరకదు. కానీ ఇక్కడ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కాసేపు సరదాగా స్థానిక నాయకులతో ముచ్చటించారు. కాటారం మండలం కేంద్రం లో ఓ కార్యక్రమానికి వచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్థానిక నాయకుల తో కలిసి ఇలా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోనీ ప్రకాష్ శెట్టి టీ స్టాల్ వద్ద సాధారణ వ్యక్తుల్లా టీ తాగుతూ ముచ్చటించారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించాలే...

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**







**రామగిరి,అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్):-** గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో మంది క్రీడాకారులుంటారని అలాంటి వారిలోని క్రీడానైపుణ్యం, ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ధన్వాడ ప్రీమియర్ లీగ్- 10 లో పాల్గొన్న గారెపల్లి క్రికెట్ అసోసియేషన్ టీమ్ కు భీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామ్మిళ్ల కిరణ్ మరియు మల్హర్ రావు మండల్ మహీ-333 డిసైడర్స్ టీమ్ కి త్రిశూల్ విజినరీ స్టూడియోస్ (హే భగవాన్ మూవీ మేకర్స్) స్పాన్సర్స్ చేసిన టీ షర్ట్లను ఆయన అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ప్రతిభను గుర్తించాలంటే ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి క్రీడల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రతి క్రీడాకారుడు గొప్పగా ఆడి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు.

# నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం

◆ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ..




**కుత్బుల్లాపూర్ (ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 04:** శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..... నిరుపేదలకు వరం... ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు నా ప్రత్యేక అభినందనలు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు....

# అమలుకు నోచుకోని ఉద్యోగ చట్టాలు మనోవ్యధలో రిటైర్డ్ ఉద్యోగులు

◆ పదవి విరమణ ప్రయోజనాలు రిటైర్డు ఉద్యోగుల హక్కు ◆ పెన్షన్ కోసం ఏడాదిన్నరగా ఎదురుచూపులు
◆ ఈ నెల 7న కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలి ◆ రేవా ఉమ్మడి జిల్లాధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఉద్యోగ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని రిటైర్డ్ ఉద్యోగులు మనోవ్యధకు గురవుతున్నారు. పదవి విరమణ చేసిననాడే ఉద్యోగ ప్రయోజనాలు ఉద్యోగి ఖాతాలో జమచేయాలని చట్టాలు చెబుతున్నా పాలకులు మాత్రం రిటైర్డు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని రిటైర్డు ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2004లో పదవివిరమణ చేసిన ఉద్యోగులకు ఏడాదిన్నరగా రెటయిర్మెంటు బెనిఫిట్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. గ్రాట్యుటి, కమ్యూటేషన్, జీపిఎఫ్, జిఐఎస్, నగదు సెలవులు వంటి సదుపాయాలు పెండింగులో ఉన్నాయని వాపోయారు. గ్రాట్యుటీ కింద కేంద్ర ప్రభుత్వం రూ.20లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.16లక్షలు చెల్లించి చేతులు దులుపుకోవడం పట్ల అభ్యంతరం తెలిపారు. పదవివిరమణ ప్రయోజనాలు అందుతాయోలేదోనన్న బెంగతో పలువురు రిటైర్డు ఉద్యోగులు మనోవ్యధకు గురై చనిపోయారని నిస్సహాయత వ్యక్తం చేశారు. 17 నెలల పాటు నెలవారిగా డిఏ చెల్లిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం 3నెలలు మాత్రమే చెల్లించి మోసం చేసిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమ బాటను చేపట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 7న ఉమ్మడి జిల్లాల్లో జిల్లా కలెక్టరేట్ ల ముందు జరిగే నిరసన ప్రదర్శనలో రిటైర్డు ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సుంకిచర్ల ప్రభాకరరావు, కోశాధికారి కనపర్తి దివాకర్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నరెడ్ల వెంకట్ రెడ్డి, కోడం వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో పెసా చట్టం ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలి

◆ ఎన్నికలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి ◆ చీప్ ఎలక్షన్ కమిషన్ మరియు సి ఎస్ లకు అత్యవసర నోటీసులు జారీ చేయాలి... ◆ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌కి వినతి... ◆ బోడ రమేష్ నాయక్ లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ జిల్లా అధ్యక్షుడు లంబాడి హక్కుల పోరాట సమితి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4, (ది క్రైమ్ న్యూస్):-** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ నివాసం గూడూరు మండలం మచ్చర్ల లో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీలకు జరుగుతున్న అన్యాయంపై హుస్సేన్ నాయక్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ తండాల గ్రామపంచాయతీలలో దాదాపుగా 100 శాతం ఎస్ టి లంబాడి ప్రజలు ఓట్లను కలిగి ఉండి కేవలం ఒకటి రెండు ఓట్లు ఇతర కులాలకు సంబంధించిన ఓట్లు ఉంటే ఎస్టీలకు కాకుండా ఇతర కులాలకు వారికి సర్పంచ్ గా రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. తండాల గ్రామపంచాయతీలలో ఎస్టీలకు అధికారం ఇచ్చినట్టే ఇచ్చి మళ్లీ గుంజుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా జడ్పిటిసి స్థానాలలో ఎస్టీలకు పూర్తిస్థాయి అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో చూస్తే పెసా చట్టాలకు వ్యతిరేకంగా ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ గిరిజనులకు తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారు. అగ్రకులాలకు చెందినవారు ఎస్టీలు రాజకీయంగా ఎదగకుండా అడగదొక్కుతున్నారని అన్నారు. ఎస్టి స్థానాలలో ఇతర కులాలకు రిజర్వేషన్లను కేటాయిస్తున్నారని అన్నారు. మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అయినా కూడా మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా జనరల్ స్థానాన్ని కేటాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎస్టీలపై అగ్రకులాల ఆధిపత్యం ఏ విధంగా ఉందో ప్రజలు గమనించాలని కోరారు. ఈ రిజర్వేషన్లపై పునరాలోచన చేసే విధంగా స్థానిక సంస్థల్లో ఎస్టీలకు పూర్తిస్థాయి న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్ స్థానాలు కేటాయించాలని వెంటనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ మరియు చీఫ్ సెక్రటరీలకు అత్యవసర నోటీసులు జారీ చేయాలని కోరారు.



## పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- స్వచ్ఛ పెద్దపల్లికి సహకరించాలి**

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** స్వచ్ఛత హీ సేవ 2025-26 కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పై ప్లాస్టిక్, ఎల్లమ్మ గుండం కట్ట చెరువులోని బతుకమ్మల వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కమిషనర్ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారి ఆదేశాల మేరకు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తో కలిసి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పెద్దపల్లి పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ వద్దకు వచ్చే మున్సిపల్ ఆటో రిక్షాలకు మీ ఇండ్లలో వెళ్లే తడి పొడి చెత్తను వేరుచేసి మా సానిటేషన్ సిబ్బందికి అందించి స్వచ్ఛ పెద్దపల్లి గా తీర్చిదిద్దడానికి మీ వంతు సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లింగయ్య, రెవిన్యూ ఆఫీసర్ మనోహర్,వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేతకాని సామాజిక వర్గానికి జడ్పిటిసి టికెట్ కేటాంచాలి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పాలకుర్తి మండల జడ్పీటిసి కాంగ్రెస్ టికెట్ నేతకాని సామాజిక వర్గానికి కేటాయించాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు నేతకాని మహర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, రాష్ట్ర ముఖ్య సలహాదారు దుర్గం నర్సయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి గోల్లే రాజమల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్, రాష్ట్ర నాయకులు దుర్గం నగేష్ శనివారం వినతిపత్రం అందజేశారు. పాలకుర్తి మండలంలో నేతకాని జనాభా అత్యధికంగా ఉందని, మా సామాజిక వర్గానికి చెందిన గోల్లే రాజ్ కుమార్‌కు కాంగ్రెస్ జడ్పీటిసి అభ్యర్థిగా టికెట్ ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు నేతకాని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని మండల నాయకులు జాడి తిరుపతి, పాయిడి సత్యనారాయణ, మంచినీళ్ళ లింగయ్య, బౌతు గంగజలం, రావుల శ్రీనివాస్, ముడిమడుగుల చంద్రశేఖర్, ముడిమడుగుల శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



# మంథని పేరును మంటగలిపిన మంథని ఎమ్మెల్యే....

◆ బాకీపడ్డ హామీలపై ఇంటింటికి అవగాహన కల్పించాలే ◆ 420హామీలిచ్చిన దుద్దిళ్ల గురించి సమాజానికి చెప్పాలే ◆ కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవు ◆ అధికారం కోసం కాదు ప్రజల కోసమే పోరాటం చేస్తం ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి, అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్):-** దేశంలో మంత్రిపురిగా చదువులు వేదాలకు నిలయంగా పేరుగాంచిన మంథని పేరు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ మంటగలుపుతున్నాడని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. అయితే నిత్యం బీఆర్ఎస్ పార్టీపై తనలాంటి బీద బిడ్డపై విషం కక్కే మీడియా సంస్థలు సైతం 420హామీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ నీతిని సమాజానికి చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. 420హామీలు రాసిన దుద్దిళ్ల శ్రీధర్ చదువుకున్న వ్యక్తిగా రాజకీయ కుటుంబంలో పుట్టిన వాడిలా చలామణి అవుతున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. 22నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55వేలు, వృద్దులు వితంతులు, బీడి కార్మికులకు 44వేలు, దివ్యాంగులకు 44వేలు, ఆడబిడ్డలకు తులం బంగారం, చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు, ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76వేలు, రుణమాఫీ 80శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు. రైతు కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద 88వేలు, విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5లక్షలు, ఉచితబస్సుతో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24వేలు బాకీ ఉన్నట్లు వివరించారు. 200యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని, ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కట్టించలేదన్నారు. ఉద్యమకారులను మభ్యపెట్టిండ్లు 250చదరపు గజాల ఇంటి స్థలం 5లక్షలు ఇస్తమని మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదు ప్రజాస్వామ్యం తెలిసిన వాళ్లు ఓట్లు వస్తే నోట్ల సంచులు, పథకాలను చూపి వాటిని అమలు చేయకుండా మోసం చేసే వాళ్ల గురించి సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవని, 78ఏండ్లలో 50ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఇప్పటికి చీకట్లోనే ఉంచిందన్నారు. దేశం నుంచి మొదలై రాష్ట్రం గ్రామం వరకు కాంగ్రెస్ అనాదిగా మోసం చేస్తూనే వస్తుందన్నారు.



ఈసారి ఎమ్మెల్యే కుటుంబం మంథని నియోజకవర్గాన్నే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేసిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మంథని పేరును మంట గలుపుతున్న మంథని ఎమ్మెల్యేకు ఎన్ని అవార్డులు, వరల్డ్ రికార్డులు ఇచ్చిన తక్కువేనని, ఇంత జరుగుతున్నా మంథని ఎమ్మెల్యే చీమకుట్టినట్లు కూడా కావడం లేదని, మళ్లీ ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవచ్చనే ఆలోచన ఉందన్నారు. 22నెలల కాలంలో ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బాకీ పడిందని, ఆ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని, మన పోరాటంతో కాంగ్రెస్ పార్టీలో చీకట్లో ఉన్న వాళ్లకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. మనం అధికారం కోసం కాదు ప్రజల కోసమే పని చేస్తున్నామని, అధికారంలో ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం మెడలు వచ్చి పనులు చేయించాలన్నారు. ఆనాడు ఎమ్మెల్యే ఉండి కాళేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్ పేరుతో పనులు చేయవద్దని చెప్పిన చరిత్ర మంథని ఎమ్మెల్యేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఒక్క క్షణం కూడా అలసత్వం చేయకుండా కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు.

# మోదీ సాహసోపేత నిర్ణయాలతో సురక్షితంగా దేశం

◆ కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయడానికి ప్రజలు సిద్ధం ◆ స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం ◆ బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత దేశం వైపు శత్రుదేశాలు కన్నెత్తి చూడటానికే భయపడేలా చేసిన దేశప్రధాని నరేంద్రమోదీ చేతుల్లో దేశం సురక్షితంగా ఉందని మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే దేశాన్ని బలమైనశక్తిగా నిలబెట్టాయని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఉద్ఘాటించారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లాలో అత్యధిక సర్పంచి, ఎంపిటీసి, జడ్పిటీసి స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని తెలిసే హడావుడిగా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలోని వృద్దులు, వితంతువులు, మహిళలు, యువతను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని విమర్శించారు. యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని, అక్రమకేసులు పెట్టి బిజెపి కార్యకర్తలను జైళ్ళకు పంపుతున్నారని ఆగ్రహించారు. చర్యకు ప్రతిచర్య తప్పదని స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావుపై నేరుగా మాటలదాడి చేశారు. బిసిలపై కపట ప్రేమను కురిపించి రిజర్వేషన్ల అంశానికి ఎగనామ పెట్టారని, బిసిల నుండి వచ్చే



ప్రతిఘటనను తప్పించు కోవడానికే పార్టీలో బిసిల రిజర్వేషన్ల నాటకానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. పార్టీలో గ్రూపులు, వర్గాలకు తావులేదని, కష్టపడ్డవారికి, గెలుపు గుర్రాలకు టికెట్ దక్కుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో కమలం జెండాను ఎగురవేయ బోతున్నామన్న వారు ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు దగ్గరుండి ప్రచారం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మీస అర్జునరావు, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్, నల్లా మనోహరరెడ్డి, గంటల రమణారెడ్డి, మేరుగు హనుమంతు గౌడ్, శిలారపు పర్వతాలు, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, కడారి అశోక్ రావు, కోమల్ల మహేష్, కన్నం అంజయ్య, గుర్రాల వీరేశం, అమరగాని ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరాం వర్ధంతిని జయప్రదం చేయాలి

◆ కర పత్రాలు విడుదల చేసిన నాయకులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఈనెల తొమ్మిదిన నిర్వహించే కాన్షీరాం 19 వర్ధంతిని పార్టీ శ్రేణులు, బహుజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా ఇంఛార్జి వరికిళ్ళ మల్లేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం వర్ధంతి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికార ప్రదాత, భారత సామాజిక శాస్త్రవేత్త, బడుగుల ఆశాజ్యోతి, బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షీరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. బహుజనులను రాజకీయంగా చైతన్యం చేసి అధికారం వైపు నడిపి ఉత్తరప్రదేశ్ లో బీఎస్పీని అధికారంలోకి తెచ్చి అట్టడుగు వర్గాలకు మేలు చేసిన వ్యక్తి కాన్షీరాం అని కొనియాడారు. భారత రాజకీయ యుద్ధభూమిలో ఓట్లు మావి సీట్లుమీవా అనే నినాదంతో మనువాదుల గుండెల్లో వణుకుపుట్టించి బహుజనుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు కాన్షీరాం అని గుర్తు చేశారు. కాన్షీరాం వర్ధంతి కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బహుజనులందరు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గొట్టే రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, మంథని నియోజకవర్గ ఇంచార్జీ జనగామ రవికుమార్, రామగుండం అసెంబ్లీ ఇంఛార్జి జింక ఉదయ్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మోర్చా అధ్యక్షుల నియామకం

**రామగిరి,అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్):-** మంథని మండలంలోని వివిధ కమిటీల మోర్చా అధ్యక్షుల నియామక పత్రాలను బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం అందజేశారు. బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులుగా ఎలుక సదానందం, యువ మోర్చా మండల అధ్యక్షులుగా తోటపల్లి లక్ష్మణ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా బో సేల్లి మౌనిక, ఓ బి సి మోర్చా అధ్యక్షులుగా రేపాక శంకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా కారెంగల రాజశేఖర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులుగా సేనవేన సునీల్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులుగా ఎండి చాంద్ పాషా లను నియమిస్తూ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మండల బిజెపి అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు మోర్చా కమిటీల అధ్యక్షులు ఎటువంటి స్వార్థం లేకుండా ప్రతి గ్రామంలో ప్రతి బూత్ లో బిజెపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎ.ఎల్.పి గని మేనేజర్ పదవి బాధ్యతలను స్వీకరించిన పెంచలయ్య



**రామగిరి, అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్):-** అడ్రియాల లాంగ్ వాల్ గని నూతన కాలరీ మేనేజర్ గా హస్తి పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్‌గా కటకం కమలాకర్ శని వారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నూతనంగా పదవి బాధ్యతలను చేపట్టిన ఇద్దరు అధికారులను పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ప్రాజెక్ట్ అభివృద్ధికి వారి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురామ్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన డీజీపీని కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో నూతనంగా డీజీపీ గా నియమితులైన శివదర్ రెడ్డి గారిని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల వ్యాప్తంగా కాషాయ జెండా ఎగురవేద్దాం



**తిమ్మాపూర్, అక్టోబర్ 4(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో శనివారం బిజెపి మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నేతలు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఆశావాహులతో సమావేశం నిర్వహించారు.పార్టీ ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేసిందేమిలేదని విమర్శించారు. 2014 నుండి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే గ్రామాల అభివృద్ధి జరుగుతూ ప్రజా సంక్షేమం కోసం బిజెపి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుండగా గ్రామ పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయంటూ ఆరోపించారు. లెక్కలేని హామీలతో వివక్ష చూపి మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని, గ్రామాల అభివృద్ధి కేంద్ర మంత్రి నిధుల ద్వారా జరుగుతుండగా ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యచరణతో ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యాన్ డ్రైవర్.... రెండు నిండు ప్రాణాలు బలి





**బెజ్జంకి, అక్టోబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దేవక్కపల్లి స్టేజ్ వద్ద శనివారం మధ్యాహ్నం ఘోర రహదారి ప్రమాదం చోటుచేసుకుంది. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్‌కు చెందిన రామోజు సుమన్ తన ద్విచక్ర వాహనంపై కుటుంబంతో పాటు కొహెడ మండలం వింజపల్లికి వెళ్ళివస్తూ దేవక్కపల్లి స్టేజ్ వద్ద సీతాఫలాలు కొనేందుకు తన వాహనాన్ని దారి ప్రక్కన నిలిపాడు. వెనకాలే కరీంనగర్ వైపు వెళ్తున్న డిసిఎం వ్యాన్ డ్రైవర్ మద్యం మత్తులో వరికోత యంత్రాన్ని ఢీకొట్టడంతో వరికోత యంత్రం సుమన్ ద్విచక్ర వాహనంపైకి దూసుకెళ్ళింది.దీంతో సుమన్ భార్య వీణ, కూతురు మనస్విని అక్కడికక్కడే మృతిచెందగా సుమన్‌తో పాటు మరో కూతురుకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం విన్న సిద్దిపేట రూరల్ ఏసిపి ఎం.రవీందర్ రెడ్డి, సిఐ.శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ సౌజన్యతో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులిద్దరినీ ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించి వ్యాన్ డ్రైవర్ ఆయూబ్ ఖాన్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఏసిపి ఎం.రవీందర్ రెడ్డి తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు.. సుప్రీంకోర్టుకు చేరిన పంచాయితీ





**రామగిరి, అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.బీసీ రిజర్వేషన్లపై తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం అంటూ వంగా గోపాల్ రెడ్డి ఇవాళ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టు ఎల్లుండి విచారించనుంది. మరో వైపు బీసీ రిజర్వేషన్లపై మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8వ తేదీన తిరిగి విచారణ జరపనుంది.ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయిన నేపథ్యంలో ఓ వైపు హైకోర్టులో మరో వైపు సుప్రీంకోర్టుకు ఈ అంశం చేరడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. దీంతో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ ఇచ్చిన జీవో నంబర్ 9 విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టులు ఏం చెప్పబోతున్నాయి? జీవో అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తాయా లేక బ్రేకులు వేస్తాయా అనేది ఉత్కంఠగా మారింది. ఇప్పటికే హైకోర్టులో కేసు విచారణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహులు ఉత్కంఠతో ఉండగా తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్?తో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది.

# మరోమారు హైడ్రా దూకుడు

**కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత**

**హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా**

**దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి**




**హైదరాబాద్, అక్టోబర్4:** భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలవ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# అమ్మాయి చదువు భవితకీ వెలుగు

**◆ ఆడపిల్లల్ని చదువులలో ప్రోత్సహించాలి ◆ ఆడపిల్లల చదువును ప్రోత్సహిస్తే సమాజానికే వెలుగు ◆ ఆడపిల్లల చదువుకు మార్గదర్శకంగా నిలిచిన పాలితం రమ్య యాదవ్ ◆ మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి ◆ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్**

**రామగిరి, అక్టోబర్ 04(ది క్రైమ్ న్యూస్):-** మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని మహిళలు తమ శక్తిని ఎప్పుడు తక్కువ అంచనా వేసుకోవద్దని మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి సూచించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన పాలితం రమ్య యాదవ్ సెంట్రల్ బోర్డ్ టాక్స్ అసిస్టెంట్ గా పనిచేస్తూనే స్టాఫ్ సెక్షన్ కమాండ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షలో ఆల్ఇండియా స్థాయిలో 882వ ర్యాంక్ సాధించి జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా ఎంపికైన ఘనత సాధించారు. ప్రస్తుతం దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన రమ్య యాదవ్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ తరఫున ఘనంగా సన్మానించి చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పాలితం సత్యనారాయణ పద్మ యాదవ్ దంపతులు ఎంతో కష్టపడి తమ కూతురిని చదివించి పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రోత్సహించినందుకు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టిన రమ్య యాదవ్ గ్రామానికే గర్వకారణమని, యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.అలాగే ఆడపిల్లలు చదువులో ముందుకు వస్తే కుటుంబానికే కాక సమాజానికీ గౌరవం పెరుగుతుందని, రమ్య యాదవ్ విజయంతో గ్రామంలోని ప్రతి ఆడపిల్లలో పోటీ పరీక్షల పట్ల ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. అమ్మాయిల చదువును ప్రోత్సహించడం ద్వారా సమాజం ముందుకు వెళ్తుందని, ఒక ఆడపిల్ల



చదివితే ఒక కుటుంబంతో పాటు సమాజానికి వెలుగునిస్తుంది అనే సందేశాన్ని అందరికీ రమ్య యాదవ్ విజయం గుర్తు చేస్తుందని అభిప్రాయపడ్డారు.లయన్స్ క్లబ్ సమాజంలో ఆడపిల్లల చదువును ప్రోత్సహించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, రమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిట్లోకి న్యాయ సేవలు..

**◆ కంబాలపల్లిలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభోత్సవం.. ◆ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కృష్ణ తేజ్**






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** ప్రజల వద్దకే న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చినప్పుడే ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు న్యాయం అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు అవుతుందన్న తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆశయాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారు కూడా మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు గాను గ్రామాల్లో లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలోనే శనివారం మహబూబాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా కంబాలపల్లి గ్రామ పంచాయతిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయ సేవల గురించి జడ్జి మాట్లాడుతూ ఎవరైనా ఆర్థికంగా వెనకబడిన వర్గాల వారు ఏదేని విషయంలో తాము న్యాయాన్ని పొందలేనప్పుడు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీనీ ఆశ్రయిస్తే ఎలాంటి ఖర్చులేకుండానే ప్రతివాదులకు నోటీసులు పంపించి తద్వారా న్యాయాన్ని పొందేందుకు ప్రయత్నిస్తామని, అదే విదంగా ఎవరైనా న్యాయవాదిని నియమించుకోలేని ఆర్థిక స్తోమత లేనప్పుడు సంస్థ వారే న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయాన్ని పొందడానికి సంస్థ అవకాశం కల్పిస్తుందని చెప్పడం జరిగింది. లీగల్ ఎయిడ్ క్లినికులు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే సరైనటువంటి న్యాయాన్ని పొందగలుగలిగే అవకాశం ఉంటుందని అందుకనే మారుమూల ప్రాంతాలకు కూడా న్యాయ సేవాధికార సంస్థ చొచ్చుకొని పోయి న్యాయ సేవలను అందుబాటులోకి తేవడం ఎంతో సంతోషకరమైన విషయం అని, ప్రతి శనివారం లీగల్ ఎయిడ్ క్లినిక్ లో పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని వారి సేవలను ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ దీప్తి రెడ్డి, కంబాలపల్లి పంచాయతీ సెక్రెటరీ మయూరి, పారా లీగల్ వాలంటీర్స్ దొంతు శ్రావణ్ కుమార్, కొత్తపల్లి సిద్ధార్థ గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పోటీకీ అభ్యర్థులే లేరు... కాంగ్రెస్ అంటే ప్రజలు భయపడుతున్నారు

**◆ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**తిమ్మాపూర్, అక్టోబర్ 4(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..... ఊరిస్తూ ఊరిస్తూ.... ప్రజల తిట్టుకున్నా రిజర్వేషన్లపై ఎలాంటి స్పష్టత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైందని, బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని కోర్టు చెప్పిన ఎన్నికలపై ప్రకటన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.కాంగ్రెస్ నుండి పోటీకి అభ్యర్థులే లేకపోగా కాంగ్రెస్ పేరు చెప్తేనే ప్రజలు భయపడుతున్నారని,9న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోతే నేపాల్ లో జరిగిన పరిస్థితి ఎదురై ఊరంతా ఓ దిక్కు... మానకొండూర్ ఒకదిక్కంటూ ఎద్దేవా చేశారు.పాత్రికేయుల సాక్షిగా తనపై ఉన్న అక్కసునంతా ఎంఎల్ఏ కవ్వంపల్లి వెళ్లగక్కాడని అందర్ని కలుపుకుపోయి పండుగ వేళ రాంలీలాను బిఆర్ఎస్ ఘనంగా నిర్వహించిందని, కానీ రాంలీలా కమిటీకి సంబంధం లేకుండా చిన్న ఎమ్మెల్యే, పెద్ద ఎమ్మెల్యే వేడుకల పేరుతో వసూళ్లకు పాల్పడారని ఆరోపించారు.ఎమ్మెల్యే వెంట ఉన్న 100మందిలో 90మంది రసమయి వాళ్ళేనని తాను మాట్లాడిన ప్రతి మాటకు తన దగ్గర ఆధారాలున్నాయని కానీ తన తల్లిపై దురహంకారంగా మాట్లాడడంపై ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు.ఎమ్మెల్యేగా కవ్వంపల్లి కబ్జాలు, బెదిరింపులు,వసూళ్లు



పనిగా పెట్టుకున్నాడని ఆరోపిస్తూ తాము తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలి కానీ ఇష్టం వచ్చినట్లు కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తూ అసలు పచ్చునూర్లో కాంగ్రెస్ ప్రజలు ఓటేస్తరా అంటూ ప్రశ్నించారు.. అసలు పోటీకి కాంగ్రెస్ కు అభ్యర్థులు లేరన్నారు.బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మండలాధ్యక్షుడు రావుల రమేష్, మాజీ జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్,ఉల్లెంగుల ఏకానందం, శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జీ ఏల శేఖర్ బాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు: తిప్పర్తి నిఖేష్

**గన్నేరువరం, అక్టోబర్ 4 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో శనివారం బిజెపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నిఖేష్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నేతలు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఆశావాహులతో సమావేశం నిర్వహించారు.గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..... గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేసిందేమిలేదని విమర్శించారు. 2014 నుండి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే గ్రామాల అభివృద్ధి జరుగుతూ ప్రజా సంక్షేమం కోసం బిజెపి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుండగా గ్రామ పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలు తున్నాయంటూ ఆరోపించారు. లెక్కలేని హామీలతో వివక్ష చూపి మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర మంత్రి నిధుల ద్వారా జరుగుతుండగా ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం ఏలేటి చంద్రారెడ్డి సొల్లు అజయ్ వర్మ విలాసాగరం రామచంద్రం ముత్యాల



జగన్ రెడ్డి గుంటుక శంకర్ మచ్చ బాలరాజ్ పుల్లల రాము కూర హరీష్ అనంతరెడ్డి బలరాం రెడ్డి చెక్కిల చంద్రయ్య పంపాలి రాజశేఖర్ జాడిగా పువ్వు వినయ్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి మునిగంటి లింగయ్య నరసింహస్వామి భూమాడు సురేందర్ గట్టు కిషన్ నందికొండ సురేందర్ రెడ్డి గూడూరు జగన్ చుక్క లక్ష్మయ్య బండి గంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి

## ◆ ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి ◆ లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీస్ రావు హెచ్చరిక ◆ పార్టీ నేతలతో కసలి కొత్తపేట టిమ్స్ నిర్మాణాల పరిశీలన



**హైదరాబాద్, అక్టోబర్4:** బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ÷-లోర్లు మాత్రమే వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందో అని కావాలనే ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని స్లో చేస్తున్నారు. ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన నాయకులు కాంగ్రెస్ నాయకులు అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్‌లో విలీనం చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము



ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

**- వారు ఆయుధాలు వదిలి లొంగిపోవాల్సిందే - ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది - అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోం - వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం: జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా**



**రాయ్‌పూర్, అక్టోబర్4:** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు. బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్పీఎఫ్, రాష్ట్ర



పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# బీహార్‌లో ఎన్నికల సంఘం కమిషనర్ల పర్యటన

**పాట్నా, అక్టోబర్4** బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎన్నికల సన్నద్ధతపై రెండ్రోజుల పాటు అధికారులతో సమీక్షించేందుకు ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధు శనివారం ఉదయం పాట్నా చేరుకున్నారు. తాజ్ హోటల్‌లో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసీఐ సీనియర్ అధికారులు, బిహార్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి వినోద్ గుంజ్యాల్ పాల్గొన్నారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన 12 రాజకీయల పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణపై వారి అభిప్రాయలను ఈసీఐ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలని తాము కోరినట్టు జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా తెలిపారు. బిహార్‌లో శాంతిభద్రతల సమస్య కానీ, నక్సల్స్ సమస్య కానీ లేవనీ, మహారాష్ట్రలో ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే బిహార్‌లోనూ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో కోరామన్నారు. కాగా, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ సహకారం అందించాలని అఖిలపక్ష సమావేశంలో ఎన్నికల కమిషన్ కోరింది. మతసామరస్యం, పరస్పర గౌరవం చాటుకుంటూ ఎన్నికల పండుగలో పాల్గొనాలని, ప్రతి బూత్‌లోనూ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించింది. ఓటర్ల జాబితా సవరణకు కమిషన్ తీసుకున్న చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు గరిష్ట ఓటర్ల సంఖ్య 1,200గా కమిషన్ నిర్ణయించడాన్ని స్వాగతించారు. ఛాత్ పండుగ పూర్తయిన తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఇందువల్ల ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కమిషన్‌కు తెలిపారు. సాధ్యమైనంత తక్కువ విడతల్లో ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఈనెల 6 లేదా 7వ తేదీన ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# బిసి రిజర్వేషన్లపై సుప్రీంలో సవాల్

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించి రిజర్వేషన్లు సుప్రీంలో పిటిషన్ వేసిన వంగా గోపాల్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్టోబర్4:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. దీంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని బీసీ రిజర్వేషన్ల అంశం రోజుకో మలుపు తీసుకుంటుంది. ఇప్పుడు తాజాగా రిజర్వేషన్ల అంశం సుప్రీకోర్టుకు చేరింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టులో వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ.. పిటిషన్‌లో చెప్పుకొచ్చారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ మించరదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోపాల్ రెడ్డి వేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగనున్నట్లు సమాచారం. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన రిజర్వేషన్లను ఎత్తివేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వీటిని గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. అయితే ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలుపలేదు. రిజర్వేషన్ల బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. తమ వద్దనే పెండింగ్‌లోనే ఉన్నాయని ఇటీవల రాజ్ భవన్ వర్గాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ బిల్లుపై సుప్రీంకోర్టులో పిటిషన్ పడటం రాష్ట్ర ప్రభుత్వానికి షాక్ అని చెప్పవచ్చు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఏ తీర్పు ఇస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

# ఆటో డ్రైవర్లు ఆపద్బాంధవులు

## ఏ పనికైనా ఆటోలో వెళ్లాల్సిందే ఆటో వెనక కొటేషన్లు అద్భుతమన్న లోకేశ్

**విజయవాడ, అక్టోబర్4:** ఆటో డ్రైవర్‌ల మౌత్ పబ్లిసిటీకి వైనాట్ 175 అని అన్న వారిని 11కి దించారని మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. డ్రైవర్‌గా నందమూరి తారక రామారావు, బాలయ్య, పవన్ కళ్యాణ్‌లు కూడా నటించారని గుర్తుచేశారు. 'ఆటో వెనుక ఉన్న కొటేషన్లు నేను ఎప్పుడు చదువుతాను. వర్షం ఎలా వస్తుందని పిల్లలు అడిగితే దేవుడు కురిపిస్తాడు అని చెప్పొద్దు... మొక్కనాటితే వర్షం దాని వల్ల కురుస్తుందని ఒక ఆటో డ్రైవర్ చెప్పారు... అందరూ బావుండాలి అందులో నేనుండాలి అని ఆటో డ్రైవర్ అనుకుంటారు' అని మంత్రి వెల్లడించారు. ఆటోలో బ్యాగ్ మర్చిపోతే ఆటోడ్రైవర్‌లు వాటిని జాగ్రత్తగా పోలీసులకు అప్పగిస్తారని లోకేష్ చెప్పారు. అంతేకాకుండా.. 'అప్పు చేసి కొన్నా ... నన్ను చూసి ఏడవద్దు' అంటూ కొన్ని కామెడీ కొటేషన్లు కూడా ఆటోల వెనక రాస్తారన్నారు. యువగళం అప్పుడు ఆటో డ్రైవర్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారని తెలిపారు. ఆటో చార్జింగ్ పాయింట్లు కూడా ఏర్పాటు చేసి వారికి అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. గుంతలు లేకుండా చూడడం ద్వారా ఆటో ప్రమాదాలు నివారించామని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలో కుడిచేత్తో రూ.10 వేలు ఇచ్చి ఎడమ చేత్తో రూ.20 వేలు గ్రీన్ టాక్స్ రూపంలో లాగేశారని మండిపడ్డారు. మహిళలను కించపరిచేలా రోజా మాట్లాడారని... దానిపై రోజా వద్దకు హమీద్ భాషా వెళ్లాలనుకున్నారని.. అయితే ఆయన ఆటోను పోలీసులు సీజ్ చేశారని తెలిపారు. ఆయన్ను ఆదుకోవాలని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. పేదవాడి కారు ఆటో... చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లేది ఆటోలోనే బస్సు, రైలు ఎక్కాలన్నా ఆటోలు ఉండాల్సిందే అని తెలిపారు. కార్మికులు డ్రైవర్లు తమ వాహనాలకు పూజ చేస్తారన్నారు. దసరా పండగ అయిన 3 రోజుల్లోనే ఆటో డ్రైవర్ల అకౌంట్‌లలో రూ.15 వేలు అందజేస్తున్నామన్నారు మంత్రి. సుమారు 3 లక్షల మందికి ఇస్తున్నామని.. మెరుగైన సర్వీసు అందజేయాలని.. అప్పుడే మంచి మార్కెట్ వస్తుందని సూచించారు.

# చంద్రబాబు కార్మిక పక్షపాతి

## ఆటోల డ్రైవర్ల పథకం ప్రారంభంలో మంత్రి అనగాని

**తిరుపతి, అక్టోబర్4:** తిరుపతి నగరంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందని మంత్రి అనగాని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ.435 కోట్ల అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వాహనమిత్ర పేరుతో కేవలం పదివేలు మాత్రమే ఇచ్చిందన్నారు. కానీ.. కూటమి ప్రభుత్వం రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు వాహనమిత్ర పథకం కోసం ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వం 435 కోట్ల రూపాయలు ఇస్తోందని మంత్రి అనగాని తెలిపారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో పదివేలు ఇస్తూనే.న్ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసిందని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కోఆటోడ్రైవర్‌పై ఏడాదికి రూ. 36 వేల భారం మోపిందని విమర్శించారు. అంతే కాకుండా.. ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్లపై విపరీతంగా చలాన్లు రాసి వేధించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు టాక్స్‌లు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి జలగలా పీల్చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. రోడ్డు టాక్సలు, గ్రీన్ టాక్సులు లేవని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# ఆటో సోదరులను ఆదుకోవడానికే నగదు బదిలీ

## మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

**విశాఖపట్నం, అక్టోబర్4:** విశాఖ వీఎంఆర్‌డీఏ ఏరినాలో ఆటో డ్రైవర్ల సేవా పథకం కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద ఈరోజు రూ. 15000 అందిస్తున్నామని తెలిపారు. ఆటో సోదరులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం 15 వేల రూపాయలను అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే ప్రభుత్వమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు పీపీకి ప్రైవేట్ పరానికి అర్థం తెలియడం లేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం 18శాతం మాత్రమే మెడికల్ కాలేజ్ పనులు జరిగాయని.. వాటితో మెడికల్ కాలేజి నిర్వహణ మొదలుపెట్టలేమని చెప్పారు. కేవలం జగన్మోహన్ రెడ్డి ఇంటికే పరిమితం అయిపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రారని.. ప్రజా సమస్యలు పట్టించుకోరని.. ఏదో రకంగా యాగి చేయాలనే ఆలోచన చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఇప్పటికే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని.. అయినా వారి మనస్తత్వాలు, వారి వ్యవహారాల ధోరణి మారలేదంటూ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శలు గుప్పించారు. మరోవైపు.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వద్ద 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సి.ఎం రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఖాకీ చొక్కాలను ధరించి ఆటోల్లో ప్రయాణించారు. ఈ నేపథ్యంలో సి.ఎం రమేష్ నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం నుంచి బొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ వరకు ఆటో నడిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ బాద్ షా భారత్

# తొలి టెస్టులో భారత్ ఘన విజయం

## - ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో విజయం- మూడు రోజుల్లోనే వెస్టిండీస్ చిత్తు

అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఏకంగా 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 146 పరుగులకే ఆలౌటైంది. అలిక్ 38, జస్టిన్ 25 పరుగులు చేశారు. భారత బౌలర్లలో జడేజా 4, సిరాజ్ 3, కుల్‌దీప్ యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ ఒక వికెట్ తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకు ఆలౌట్ కాగా భారత్ 448/5 పరుగులకు డిక్లేర్డ్ చేసింది.టీమిండియాకు వ్యతిరేకంగా వెస్టిండీస్ బ్యాటింగ్ రెండు ఇన్నింగ్స్‌లలో పూర్తిగా విఫలమైంది. మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ జట్టు కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి సమాధానంగా టీమిండియా 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి, తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. 286 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు నుండి మంచి ప్రదర్శన ఆశించినప్పటికీ జట్టు మొత్తం పేకమేడలా కూలిపోయింది. మూడవ రోజు రెండో సెషన్‌లోనే వెస్టిండీస్ కేవలం 146 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ తరపున ఎలిక్ అథానాజ్ అత్యధికంగా 38 పరుగులు చేశాడు. జస్టిన్ గ్రేవ్స్ 25 పరుగులు, జైడెన్ సీల్స్ 22 పరుగులు చేశారు. మిగిలిన ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. భారత బౌలర్లు ఈ టెస్ట్ మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్‌లను స్వేచ్ఛగా ఆడకుండా అడ్డుకున్నారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతిథి జట్టు తరపున ఏ బ్యాట్స్‌మెన్ కూడా హాఫ్ సెంచరీ సాధించలేకపోయారు. రవీంద్ర జడేజా అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు చరికొట్టారు. భారత బౌలర్లు సంయుక్తంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, వెస్టిండీస్‌ను తక్కువ స్కోరులకే పరిమితం చేశారు. దీంతో భారత జట్టు




సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ విజయం టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల బలాన్ని మరోసారి నిరూపించింది. అలిక్ అథనాజే (74 బంతుల్లో 3 ఫోర్లతో 38), జస్టిన్ గ్రీవ్స్(52 బంతుల్లో 4 ఫోర్లతో 25) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/31) మూడు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా(4/54) నాలుగు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్(2/23)కు రెండు వికెట్లు.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది. జస్టిన్ గ్రీవ్స్(48 బంతుల్లో 4 ఫోర్లతో 32), షైహోప్(36 బంతుల్లో 3 ఫోర్లతో 26), రోస్టన్ ఛేజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్‌కు ఒక వికెట్ దక్కింది.భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 128 ఓవర్లలో 448/5 పరుగులకు డిక్లెర్ చేసింది. కేఎల్ రాహుల్(197 బంతుల్లో 12 ఫోర్లతో 100), ధ్రువ్ జురెల్(210 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సలతో 125, రవీంద్ర జడేజా(176 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సలతో 104 నాటౌట్) సెంచరీలతో సత్తా చాటగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(100 బంతుల్లో 5 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీతో రాణించాడు. వెస్టిండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్(2/90) రెండు వికెట్లు తీయగా.. జైడన్ సీల్స్, వారికన్, పిర్ తలో వికెట్ తీసారు. మరోవైపు దీంతో ఈ మ్యాచ్ అనంతరం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానం భారత్ తొలుత జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. అక్కడ ఇంగ్లాండ్?తో టీమ్‌ఇండియా 5 టెస్టు మ్యాచ్?ల సిరీస్? ఆడింది. ఈ టూర్?లో సమష్టిగా రాణించిన భారత్, 2-2తో సిరీస్?ను సమం చేసుకుంది. ఇందులో రెండిట్లో భారత్ నెగ్గగా, మరో రెండు మ్యాచ్?లలో ఇంగ్లాండ్ విజయం సాధించింది. ఒక టెస్టు డ్రాగా ముగిసింది. ఇక స్వదేశంలో విండీస్?తో టెస్టు సిరీస్?ను ఘనంగా ఆరంభించింది. తొలి మ్యాచ్?లో నెగ్గి 1-0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్ విజయంతో భారత్ ప్రస్తుత డబ్ల్యూటీసీలో మూడో విజయం నమోదు చేసింది. దీంతో భారత్ ప్రస్తుతం 55.56 పాయింట్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతోంది. మూడింట మూడు విజయాలు సాధించిన ఆస్ట్రేలియా 100 శాతం పాయింట్ పర్సెంటేజీతో టాప్?లో ఉండగా, శ్రీలంక 66.66 రెండో ప్లేస్?లో ఉంది. ఇవి కాకుండా న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా జట్లు 2025- 27 డబ్ల్యూటీసీ సైకిల్?లో ఇంకా ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు.

# రోహిత్, విరాట్ వన్డే ప్రపంచ కప్ ఆడతారా?

ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత్ వన్డే, టీ20 జట్లను ప్రకటించింది. బ్యాటింగ్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత గిల్‌కు సుదీర్ఘ ఫార్మాట్ కెప్టెన్సీని అప్పగించారు. ఇప్పుడు రోహిత్ శర్మ వన్డే జట్టులో ఉన్నప్పటికీ శుభ్‌మన్ గిల్‌కు జట్టు కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. దాంతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడటంపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు ఇండియా జట్టును ప్రకటించిన తర్వాత చీఫ్ సెలెక్టర్, భారత మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌ను ఓ ప్రశ్న ఎదురైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆడతారా అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అగార్కర్ ను అడిగారు. ఈ ప్రశ్నకు సమాధానంగా అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సైతం ప్రస్తుతం దీని గురించి ఏమీ రివీల్ చేయకూడదు అనుకుంటున్నారు' అని తెలివిగా సమాధానం చెప్పారు. కొన్ని రోజుల కిందట బీసీసీఐ మాత్రం రోహిత్, కోహ్లీ లాంటి ఆటగాళ్లు వన్డే ప్రపంచ కప్‌లో కీలకం అవుతారని చెప్పింది. అంటే వారు ఆడే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పింది. కానీ తాజాగా అగార్కర్ మాటలు చూస్తే.. వచ్చే వన్డే ప్రపంచ కప్ నాటికి రోకో ద్వయం ఫిట్ గా ఉండటం ముఖ్యం, ఫాంలోనూ ఉండాలి. ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్ సైతం వారి కెరీర్ ను డిసైడ్ చేస్తుందని కొన్ని రోజుల కిందట బీసీసీఐ నుంచి సమాచారం వచ్చింది.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024లో భారత్‌ను విజేతగా నిలిపిన తర్వాత పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. అదే సమయంలో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చాడు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనకు ముందు మే 7న రోహిత్ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐదు రోజుల తర్వాత మే 12న విరాట్ కోహ్లీ కూడా టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. దాంతో వారు ఆడే ఫార్మాట్ వన్డేలు మాత్రమే. ఆ కారణంతోనే ఇటీవల జరిగిన ఆసియా కప్ టోర్నీలో వీరిద్దరూ ఆడలేకపోయారు. వచ్చే వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత్ నిలవడానికి.. జట్టులో యువరక్తాన్ని చేర్చుతున్నారు. అదే సమయంలో రోహిత్, కోహ్లీ లాంటి దిగ్గజాలు జట్టులో ఉంటేనే ప్రయోజనం అని గట్టిగా వినిపిస్తోంది. బీసీసీఐ ఏం చేస్తుంది, వన్డే సిరీస్ లలో వీరు చేసే ప్రదర్శన, ఫిట్ నెస్ పైనే వారి భవిష్యత్ ఆధారపడి ఉంటుందని తెలిసిందే.



# ట్రోఫీ దొంగ నఖ్వీకి పాక్‌లో సన్మానం

పాకిస్తాన్?కు తప్పుడు అపోహల్లో జీవించడం, వాటిని నిజమని నమ్మి గొప్పగా జరుపుకోవడంలో ప్రపంచంలో ఎవరూ సాటి రారని ఒక అభిప్రాయం ఉంది. భారతదేశంతో జరిగిన యుద్ధాల్లో ఓడిపోయినా, తమ సైన్యం భారత్‌ను ఓడించిందని ఇప్పటికీ అక్కడి ప్రజలు గట్టిగా నమ్ముతారు. ఇప్పుడు అటువంటి మరో విచిత్రమైన పరిస్థితి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహసిన్ నఖ్వి చుట్టూ నెలకొంది. ఆసియా కప్ 2025 సమయంలో ఆయన ప్రదర్శించిన డ్రామా విషయంలో పాకిస్తాన్ ప్రజలు, రాజకీయ వర్గాల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన టీమ్ ఇండియాకు దక్కాల్సిన ట్రోఫీని దొంగిలించి, తన హోటల్‌కు తీసుకెళ్ళిపోయిన మొహసిన్ నఖ్వికి ఇప్పుడు పాకిస్తాన్‌లో ఈ చర్యకు గాను సన్మానం చేయబడుతోంది.పాకిస్తాన్ ప్రముఖ వార్తా పోర్టల్ ది నేషన్ ఒక నివేదికలో ఆశ్చర్యకరమైన విషయాన్ని వెల్లడించింది. ఆసియా కప్ 2025లో మొహసిన్ నఖ్వి తీసుకున్న కఠిన వైఖరికి గాను ఆయనకు మెడల్ అందజేస్తున్నట్లు పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం సింధ్, కరాచీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది గులాం అబ్బాస్ జమాద్, పీసీబీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు నఖ్వికి షహీద్ జుల్ఫికర్ అలీ భుట్టో ఎక్సలెన్స్ గోల్డ్ మెడల్?ను అందజేస్తామని ప్రకటించారు. ఆసియా కప్ సమయంలో సూత్రబద్ధమైన వైఖరిని అవలంబించడం ద్వారా నఖ్వి పాకిస్తాన్ గౌరవాన్ని పెంచారని నివేదికలో పేర్కొనడం గమనార్హం. మొహసిన్ నఖ్వి చేసిన చర్యల వల్ల పాకిస్తాన్ ప్రతిష్ట నిజంగా పెరిగిందా లేదా అనేది ప్రశ్నార్థకం. ఆయన పీసీబీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే పాకిస్తాన్ జట్టు మరో టోర్నమెంట్‌లో ఘోరంగా ఓడిపోయింది. ఫైనల్‌తో సహా 3 సార్లు టీమ్ ఇండియా చేతిలో ఓటమి పాలైంది.ఆసియా కప్ ఫైనల్‌లో టీమ్ ఇండియా విజయం సాధించిన తర్వాత, మొహసిన్ నఖ్వి చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి భారత జట్టు నిరాకరించింది. అప్పుడు ఏసీసీ అధ్యక్షుడు నఖ్వి అక్కడ కూడా డ్రామా చేశాడు. తన పట్టుదల కారణంగా ప్రెజెంటేషన్ వేడుక గంటన్నర ఆలస్యంగా ప్రారంభమైంది. అంతేకాదు, టీమ్ ఇండియాకు ఇవ్వాల్సిన ట్రోఫీ, ఆటగాళ్లకు వారి మెడల్స్ కూడా లభించలేదు. టీమిండియాకు ఇవ్వాల్సిన ట్రోఫీని మొహసిన్ నఖ్వి దొంగల మాదిరిగా తన హోటల్‌కు తీసుకెళ్లి రాత్రంతా అక్కడే ఉంచడం అతి పెద్ద వివాదానికి కారణమైంది. ఆ తర్వాత కూడా నఖ్వి తన దుశ్చర్యలను ఆపలేదు. ఏసీసీ మీటింగ్‌లో బీసీసీఐ ట్రోఫీని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ, ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను దుబాయ్‌లోని ఏసీసీ ఆఫీసుకు పంపాలని, అక్కడ తాను స్వయంగా ట్రోఫీని అందజేస్తానని పట్టుబట్టారు. అయితే బీసీసీఐ కఠిన వైఖరి కారణంగా, మొహసిన్ నఖ్వి చివరికి ఏసీసీ మీటింగ్‌లో అందరి సభ్యుల ముందు ఫైనల్‌లో జరిగిన డ్రామాకు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.

# బ్యాటింగ్ వైఫల్యమే మా ఓటమికి కారణం

## వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ ఛేజ్ అన్నాడు. తాము 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నెలకొల్పలేకపోయామని, తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయకపోవడం తమ ఓటమిని శాసించిందని చెప్పాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రోస్టన్ చేజ్.. తమ జట్టు ప్రదర్శన తీవ్ర నిరాశకు గురి చేసిందన్నాడు.'టాస్ గెలిచి 160 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత కోలుకోవడం చాలా కష్టం. ఇది మేం ఆశించిన ప్రదర్శన కాదు. ముఖ్యంగా భారత్‌లో మేం ఇంకాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేయాలి. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేయడంపై ఫోకస్ పెట్టాలి. ముఖ్యంగా బంతి టర్న్ అవుతున్నప్పుడు, పిచ్ పాడవుతూ.. ఆట నాలుగో, ఐదోరోజు వరకు వెళ్తున్న పరిస్థితుల్లో మేం విఫలమవ్వడం మా విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ విషయంపై ఫోకస్ పెట్టాలి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకునే నిర్ణయం ఏ మాత్రం తప్పుకాదు. వికెట్‌పై కాస్త తేమ ఉన్నప్పటికీ.. ముందు బ్యాటింగ్ చేయాలని అంతా అనుకున్నారు. కానీ ఇది టెస్ట్ వికెట్, తొలి రోజు ఆటలో తేమ ఉండటం సహజం. కానీ బ్యాటర్లు తమ సత్తాను చాటాలి.రెండో కొత్త బంతిని ఎంచుకున్న సమయం కూడా తప్పు కాదు. రెండో కొత్త బంతితోనూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టలేకపోయామని భావిస్తున్నా. బ్యాటర్ల టెక్నిక్‌ను ఇంకాస్త ఎక్కువగా పరీక్షించాల్సింది. వారిని ముందుకు నడిపించేలా ప్రయత్నించాలి. బహుషా స్టంప్స్‌కు మరింత దగ్గరగా బౌలింగ్ చేయాలి. మా ప్రధాన సమస్య బ్యాటింగ్‌లోనే ఉంది. మేం కనీసం 50 పరుగుల భాగస్వామ్యాలను కూడా నమోదు చేయలేకపోయాం. క్రికెట్‌లో బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా భాగస్వామ్యాలు కీలకం. బ్యాటింగ్‌లో భారీ భాగస్వామ్యాలు నమోదు చేస్తేనే మాకు విజయం దక్కుతుంది.'అని రోస్టన్ ఛేజ్ చెప్పుకొచ్చాడు.

## బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన అందుకే గెలిచాం: మహమ్మద్ సిరాజ్

బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబర్చడంతోనే వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌లో సునాయస విజయాన్నందుకున్నామని టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ అన్నాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సిరాజ్(4/40, 3/31) ఏడు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయానంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన సిరాజ్.. జట్టులో ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకొని ఆడారని తెలిపాడు.ఈ మ్యాచ్ గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాం. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ చాలా స్లోగా ఉంది. బంతి బ్యాట్‌పైకి అస్సలు రాలేదు. అందుకే ఇక్కడ మూడు వికెట్లు తీసినా.. ఐదు వికెట్లు పడగొట్టిన ఫీలింగ్ కలిగింది. భారత్‌లో రెండో ఇన్నింగ్స్‌లో నేను వికెట్ తీయడం ఇదే తొలిసారి అని నాకు నిజంగా తెలియదు. ఇది చాలా ప్రత్యేకమైన అనుభూతి.మా బ్యాటింగ్ అద్భుతంగా సాగింది. ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకొని ఆడారు. ఇంగ్లండ్ పర్యట నుంచి కేఎల్ రాహుల్ పరుగులు చేస్తున్నాడు. శుభ్‌మన్ గిల్ కూడా బాగా ఆడుతున్నాడు. మిగతా బ్యాటర్లు కూడా మెరుగైన బ్యాటింగ్ ప్రదర్శన చేశారు.' సిరాజ్ చెప్పుకొచ్చాడు.

# స్పిన్నర్ల సమన్వయం వల్లే విజయం

## టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్



నాణ్యమైన స్పిన్నర్లను సమన్వయం చేయడం తలనొప్పేనని, కానీ వారి వల్లే విజయం దక్కిందని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఎక్కువ బౌలింగ్ ఆప్షన్ ఉండటం మంచేదనని అభిప్రాయపడ్డాడు. అహ్మదాబాద్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయానంతరం మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. సమష్టి ప్రదర్శనతో ఈ విజయం దక్కిందని చెప్పాడు.'మేం వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో టాస్ ఓడిపోయాం. కానీ మేం విజయాలు సాధిస్తున్నంత వరకు టాస్ ఓడిపోవడం పెద్ద విషయమే కాదు. మాకు ఇది ఒక పర్ఫెక్ట్ గేమ్. అందుకే ఈ విజయం పట్ల చాలా సంతోషంగా ఉన్నాం. నిజాయితీగా చెప్పాలంటే.. ఇది మాకు అద్భుతమైన మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ముగ్గురు శతకాలు సాధించారు. రెండు ఇన్నింగ్స్‌ల్లో మేం అద్భుతంగా ఫీల్డింగ్ చేశాం. మాకు ఎలాంటి ఫిర్యాదులు లేవు.మంచి ఆరంభం లభిస్తే బ్యాటింగ్ చేయడానికి ఇది మంచి వికెట్. జైస్వాల్, నేను మంచి ఆరంభమే అందుకున్నాం కానీ పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాం. కానీ ఇతర బ్యాటర్లు భారీ స్కోర్లు చేశారు. వారి ఆట పట్ల సంతోషంగా ఉంది. జట్టులో నాణ్యమైన స్పిన్నర్లు ఉన్నప్పుడు రొటేట్ చేయడం కష్టం. కానీ ఎక్కువ బౌలింగ్ ఆప్షన్లు ఉండటం మంచిది. కానీ బౌలర్లను సమన్వయం చేయడం కాస్త కష్టమే. భారత జట్టులో ఆడటం సరదాగా ఉంటుంది. జట్టు కోసం ఎప్పుడూ ఎవరో ఒకరు సిద్దంగా ఉంటారు. ఇది యువ జట్టు.. అద్భుతమైన ప్రదర్శనతో గొప్ప విజయం సాధించారు. కెప్టెన్‌గా నేను చాలా నేర్చుకున్నాను. నేర్చుకున్న ఒకటి రెండు, విషయాలు ఏంటంటే చెప్పడం కష్టం. కానీ ఈ రెండేళ్లలో మేం జట్టుగా ఒకటయ్యాం. క్లిష్టమైన పరిస్థితుల నుంచి ఎలా బయటపడ్డాం అనేది చూస్తే చాలా సంతోషంగా ఉంటుంది. మేం ఇంకా నేర్చుకునే దశలో ఉన్న జట్టు. మాకు లభించే అనుభవాల నుంచి మేం నేర్చుకుంటూ ఉన్నంత వరకు.. మాకు ఆశించిన ఫలితాలు దక్కుతాయి.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

# ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు జట్టు ఎంపిక

## తిరిగి జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ

## కెప్టెన్ గా శుభ్‌మన్ గిల్ కు అవకాశం

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను మరోసారి కలిసి చూసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత వీరిద్దరూ క్రికెట్ మ్యాచ్‌ల్లో అసలు కనిపించలేదు. రిటైర్మెంట్ కారణంగా వీరిద్దరూ ఇతర టీ20, టెస్టు ఫార్మాట్లలో కనిపించడం లేదు. ఈ క్రమంలో వాళ్ల ఫ్యాన్స్ కు హుషారెత్తించే వార్త వచ్చింది. త క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్షన్ కమిటీ స్పష్టం చేసింది. ఆసీస్‌తో జరగనున్న వన్డే సిరీస్, టీ20 మ్యాచ్‌ల కోసం సెలెక్షన్స్ కమిటీ జట్లను ప్రకటించింది. ఈ క్రమంలో బీసీసీఐ కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇప్పటి వరకు కెప్టెన్ గా రోహిత్ శర్మను తప్పించి అతని స్థానంలో టెస్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను మైదానంలో చూడటానికి భారత అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఐపీఎల్ మధ్యలో టెస్టు, టీ20 ఫార్మాట్ల నుండి ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆ నిరీక్షణ ముగిసిన తర్వాత.. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అభిమానులకు మరో దెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టును ప్రకటించేటప్పుడు బీసీసీఐ కొన్ని ముఖ్యమైన నిర్ణయాలతో అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బీసీసీఐ ప్రకటించిన జట్టులో ఎవరెవరికి చోటు కల్పించారో ఇప్పుడు తెలుసుకుందాం.

# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?
# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ప్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్థాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?

మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలోవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన




మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

# గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రొటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?




సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు




చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆంద్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

# నెలకు రూ.1000తోనే రూ. 8లక్షలు సంపాదించే అవకాశం.. పైగా పూర్తిగా పన్ను రహితం..

మీరు ఏదైనా మంచి పథకంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటన్నారా? అది మీరు వెచ్చించే ప్రతి రూపాయి తిరిగి అధిక మొత్తంలో రాబడి రావాలని కోరుకుంటున్నారా? అయితే ఈ కథనం మీ కోసమే. ఈ పథకంలో పెట్టుబడికి గ్యారంటీ వడ్డీతో రాబడిని అందించే బెస్ట్ స్కీమ్ ను మీకు అందిస్తున్నాం. దీనిలో కచ్చితమైన రాబడి అందుతుంది. పైగా ప్రభుత్వ భరోసా కూడా ఉంటుంది. అదే పోస్ట్ ఆఫీసులో అందుబాటులో ఉంటుంది. ఆ పథకం పేరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్). ఇది ప్రభుత్వం హామీనిచ్చే పథకం. ఇందులో దీర్ఘకాలంలో మంచి రాబడులు అందుతాయి. ఎక్కువ కాలం పెట్టుబడులు చేయాల్సి ఉంటుంది. దీనిలో నెలకు మీరు రూ. 1000 పెట్టుబడి పెడుతూ ఉంటే మెచ్యూరిటీ సమయానికి రూ. 8లక్షల కంటే ఎక్కువ సంపాదించుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. 15ఏళ్లకు మెచ్యూరిటీ.. పథకం 15 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుంది. మీరు దీని నుంచి మరింత ప్రయోజనం పొందాలనుకుంటే, మీ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. పీపీఎఫ్‌లో ఏటా రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రస్తుతం దానిపై 7.1 శాతం వడ్డీ ఇస్తోంది. ఈఈఈ కేటగిరీకి



చెందిన ఈ పథకంలో, వడ్డీని కూడా మూడు మార్గాల్లో ఆదా చేసుకోవచ్చు. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఏదైనా పోస్టాఫీసు లేదా ప్రభుత్వ బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. మీరు ఈ పథకంలో నెలకు కేవలం రూ. 1,000 పెట్టుబడి పెడితే, మీరు కొన్ని సంవత్సరాలలో రూ. 8 లక్షల కంటే ఎక్కువ జోడించవచ్చు. 8 లక్షలకు పైగా ఎలా.. ఈ పథకంలో ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, ఏడాదికి రూ.12,000 ఇన్వెస్ట్ చేస్తారు. స్కీమ్ 15 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. అయితే మీరు దీన్ని ఒక్కొక్కటి 5 సంవత్సరాల బ్లాక్‌లలో రెండుసార్లు పొడిగించాలి. 25 సంవత్సరాల పాటు నిరంతరంగా పెట్టుబడిని కొనసాగించాలి. 25 ఏళ్ల పాటు ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.3,00,000 ఇన్వెస్ట్ చేస్తారు. కానీ 7.1 శాతం వడ్డీ ప్రకారం, మీరు వడ్డీ నుంచి రూ. 5,24,641 మాత్రమే తీసుకుంటారు. మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 8,24,641 అవుతుంది. మూడు మార్గాల్లో పన్ను ఆదా.. పీపీఎఫ్ అనేది ఈఈఈ కేటగిరీ పథకం, కాబట్టి మీరు ఈ పథకంలో 3 రకాలుగా పన్ను మినహాయింపు పొందుతారు. ఈఈఈ అంటే మినహాయింపు మినహాయింపు మినహాయింపు. ఈ కేటగిరీలోకి వచ్చే పథకాలలో, ఏటా డిపాజిట్ చేసిన మొత్తంపై పన్ను ఉండదు, ఇది కాకుండా, పథకంలో ప్రతి సంవత్సరం సంపాదించిన వడ్డీకి పన్ను విధించరు. మెచ్యూరిటీ సమయంలో అందుకున్న మొత్తం కూడా పన్ను రహితం అంటే పెట్టుబడి, వడ్డీ, రాబడి మూడింటిలోనూ పన్ను ఆదా అవుతుంది. పొడిగింపు నియయం ఇలా.. పీపీఎఫ్ ఖాతా పొడిగింపు 5 సంవత్సరాల బ్లాక్‌లలో జరుగుతుంది. పీపీఎఫ్ పొడిగింపు విషయంలో, పెట్టుబడిదారుడికి రెండు రకాల ఎంపికలు ఉన్నాయి. మొదటిది, కంట్రీబ్యూషన్ కడుతూనే ఖాతా పొడిగింపు. రెండవది, పెట్టుబడి లేకుండా ఖాతా పొడిగింపు. మీరు కంట్రీబ్యూషన్ కడుతూనే పొడిగింపు పొందాలనుకుంటే మీరు ఖాతా ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసుకు దరఖాస్తును సమర్పించాలి. మెచ్యూరిటీ తేదీ నుంచి 1 సంవత్సరం పూర్తికాకముందే మీరు ఈ దరఖాస్తును అందించాల్సి ఉంటుంది.

# కొత్త స్విఫ్ట్‌కు మార్కెట్లో తీవ్ర పోటీ.. ఆ మూడింటిలో ఏది బెస్ట్..

మారుతి సుజుకీ నుంచి 2024 మోడల్ స్విఫ్ట్ మన దేశంలో లాంచ్ అయ్యింది. ఇది ఇక్కడ లాంచ్ అయిన నాలుగో జనరేషన్ స్విఫ్ట్. మొదటి తరం 2005లో, రెండవ తరం 2011లో, మూడవ తరం 2018లో ప్రారంభమైంది. ఇప్పుడు నాల్గో తరం స్విఫ్ట్ భారతీయ మార్కెట్లో అధికారికంగా ప్రారంభమైంది. ఈ కారు హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, సిట్రోయిన్ సీ3, బాలెనో వంటి దాని కార్లతో బ్రాండ్లతో పోటీ పడనుంది. ఈ నేపథ్యంలో అసలు కొత్త వేరియంట్ స్విఫ్ట్ పూర్తి వివరాలతో పాటు మార్కెట్లో ఇతర పోటీదారులతో పోల్చితే దీని పరిస్థి ఏమిటి? ధర, స్పెసిఫికేషన్లు, ఫీచర్ల వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. మారుతి సుజుకీ స్విఫ్ట్ ధర.. 2024 మారుతీ సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 నుంచి 9.64 లక్షల ఎక్స్-షోరూమ్ ధరల శ్రేణిలో ఉంటుంది. స్విఫ్ట్ దాని ధరలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తోంది. ప్రస్తుం ఇదే బ్రాండ్ అయితన బాలెనో రేంజ్‌లో దీని ధర ఉంది. బాలెనో ఎక్స్-షోరూమ్ ధర రూ. 6.66 నుంచి 9.88 లక్షల వరకు ఉంది. బాలెనో పరిమాణంలో చాలా పెద్దది, స్విఫ్ట్ తో పోల్చితే ఎక్కువ ప్రీమియం లుక్ లో కనిపిస్తుంది. 2024 మారుతి సుజుకి స్విఫ్ట్.. 2024 స్విఫ్ట్ 3860 ఎంఎం పొడవు, 1735 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 265 ఎల్ బూట్ స్పేస్, 245ఎంఎ వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 80.46 బీహెచ్పీ, 111.7 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే కొత్త 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో వస్తుంది. ఇది ఎంటీ వెర్షన్ కు 24.8 కేఎంపీఎల్, ఏఎంటీ వెర్షన్ కు 25.75 కేఎంపీఎల్ మైలేజీని అందిస్తుంది. భద్రత పరంగా ఇది 6-ఎయిర్ బ్యాగ్ లను కలిగి ఉంటుంది. అలాగే స్టాండర్డ్, ఈఎస్సీ, హిల్ హెల్డ్ అసిస్ట్, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక వైపు పార్కింగ్ సెన్సార్లు, పార్కింగ్ కెమెరా, ఐసో ఫిక్స్ పాయింట్లతో అమర్చబడి ఉంటుంది. దీని ఫీచర్ లిప్స్ ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్ స్టాండర్డ్, 6-స్పీకర్ ఆర్కమిస్ సౌండ్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్ అసిస్టెంట్, 9 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ ఛార్జర్, స్పష్ పార్క్/స్టాప్ బటన్, క్రూయిజ్ కంట్రోల్ రియర్ వైపర్ అండ్ వాషర్, ఆటో హెడ్ ల్యాంప్లు, యూఎస్బీ ఏబీసీ బోర్డు, కనెక్ట్ చేసిన కార్ టెక్నాలజీ అందుబాటులో ఉంటుంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్.. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ ను రూ. 5.92 నుంచి రూ. 8.66 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో అందిస్తుంది. ఇది 3815 ఎంఎం వెడల్పు, 1680 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 260 ఎల్ బూట్ స్పేస్, 2450 ఎంఎం వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 81.86 బీహెచ్పీ, 113.8 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ తో అందించబడుతుంది. ఆఫర్లో ఉన్న ట్రాన్స్ మిషన్ ఎంపికలలో 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ఉన్నాయి. ఈ కారు పెట్రోల్, సీఎన్జీ ఆప్షన్లలో అందుతుంది. భద్రత పరంగా హ్యుందాయ్ గ్రాండ్ 110 నియోస్ 6-ఎయిర్ బ్యాగ్ లతో వస్తుంది. స్టాండర్డ్, ఈఎస్సీ, వీఎస్ఎం, హెచ్ఏసీ, ఏబీఎస్ తో కూడిన ఈ8డీ, టీపీఎంఎస్, ఐసోఫిక్స్ పాయింట్లు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఫాలో మీ హెరీమ్ హెడ్ ల్యాంప్, 3- పాయింట్ సీట్ బెల్ట్ ను కలిగి ఉంటుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్, హెడ్ ల్యాంప్, షార్ఫిన్ యాంటెన్నా.. 3.5 అంగుళాల ఎంఐడీ, 8 అంగుళాల ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, యపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్



రికగ్నిషన్, యూఎస్బీ పోర్టు, వైర్ లెస్ ఛార్జర్, పుష్ స్టార్ట్/ఫ్లాప్ బటన్, ఈపీఎస్, ఆటోమేటిక్ హెర్ల్యాంప్లు, వెనుక వైపర్, వాషర్ వంటివి ఉన్నాయి. సిట్రోయెన్ సీ3.. మరోవైపు సిట్రోయెన్ సీ3 హ్యాచ్ బ్యాక్ రూ. 6.16 నుంచి 9.23 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో లభిస్తుంది. దీని పొడవు 3981 ఎంఎం, వెడల్పు 1733 ఎంఎం, ఎత్తు 1586 ఎంఎం, 315 ఎల్ బూట్ స్పేస్, వీల్ బేస్ వీల్బేస్ 2540 ఎంఎం ఉంటుంది. దీనికి 180 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఉంది. సిట్రోయిన్ సీ3 రెండు ఇంజిన్ ఎంపికలతో లభిస్తుంది. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 80.87 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ 108.50 బీహెచ్పీ, 190ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. పెట్రోల్ ఇంజిన్ 5-స్పీడ్ ఎంటీతో.. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 6-స్పీడ్ ఎంటో వస్తుంది. ఈ రెండు ఇంజిన్ ఎంపికలు 5-స్పీడ్ ఎంటీతో అందుబాటులో ఉన్నాయి. ఈ రెండూ మోడళ్లు 19.3 కిలోమీటర్ల మైలేజీని అందిస్తాయి. భద్రత పరంగా డ్యూయల్-ఎయిర్ బ్యాగ్ లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఈఎస్పీ, హిల్ హెరీల్డ్, టీపీఎంఎస్, కలిగి ఉంటుంది. ఫీచర్ల విషయానికి వస్తే ఎల్ఈడీ డీఆర్ ఎల్, ఫ్రంట్ అండ్ రియర్ స్కిడ్ ప్లేట్లు, 10.24-అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటివి ఉంటాయి. ఏది బెస్ట్? అన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే, సిట్రోయన్ సీ3 పరిమాణం, బూట్ స్పేస్ పరంగా ఈ మూడింటిలో అతిపెద్దది. ఇది అధిక గ్రౌండ్ క్లియరెన్స్ను కూడా అందిస్తుంది. సీ3 బహుళ ఇంజిన్ ఎంపికలను కూడా అందిస్తుంది. ఇది చాలా శక్తివంతమైనది. అయితే ఇది దాని పోటీదారుల వలె ప్రామాణికంగా 6 ఎయిర్ బ్యాగ్ లను కలిగి లేదు. అయితే ఇది ఫీచర్ల పరంగా ఇతర పోటీ దారులతో సమానంగా ఉంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ మార్కెట్లో 4- సిలిండర్ పెట్రోల్ ఇంజన్ కోసం వెతుకుతున్న వారికి ఇది బెస్ట్. అయితే స్విఫ్ట్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇది ఎంటీ, ఏఎంటీ రెండు వెర్షన్లలో కూడా చాలా సమర్థవంతంగా పని చేస్తుంది కాబట్టి మీరు పవర్, ఎకానమీ మిశ్రమం కోసం చూస్తున్నట్లయితే, 2024 స్విఫ్ట్ బెస్ట్ ఆప్షన్.

# బడ్జెట్ కార్ల రంగంలో విప్లవం.. భారత్‌లో నయా కారు రిలీజ్ చేస్తున్న టాటా



టాటా మోటార్స్ భారతీయ మార్కెట్లో ఆల్ట్రోజ్ రేసర్‌ను విడుదల చేయడానికి వేదికను సిద్ధం చేస్తోంది. అయితే ఈ వార్తను ఆ కంపెనీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ ప్రెజెంటేషన్‌కు సంబంధించిన లీకైన చిత్రం ప్రకారం భారతీయ వాహన తయారీదారు జూన్ ప్రారంభంలో కొత్త కారును విడుదల చేయనున్నారని తెలుస్తుంది. ఈ కారు ఇండియన్ మార్కెట్లో విక్రయిస్తున్న ఆల్ట్రోజ్ హ్యాచ్‌బ్యాక్‌కు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ అని గమనించాలి. బ్రాండ్ ఈ కారును రెండుసార్లు ప్రదర్శించింది. ఆటో ఎక్స్పో 2023లో ఒకసారి, ఈ సంవత్సరం భారత్ మొబిలిటీ షోలో కూడా ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో టాటా ఆల్ట్రోచ్ న్యూ వేరియంట్ గురించి వివరాలను తెలుసుకుందాం. టాటా ఆల్ట్రోజ్ రేసర్ డ్యూయల్-టోన్ పెయింట్ స్కీమ్‌తో వస్తుంది. ఈ కారు బోనెట్, కారు పైకప్పు మధ్యలో రెండు చారలు ఉంటాయి. దాని ప్రత్యేక గుర్తింపులో భాగంగా కారు గ్రిల్, కొత్త అల్లాయ్ వీల్స్ కోసం కొత్త డిజైన్తో ఫెండర్లపై 'రేసర్' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ కారు లెథెరెట్ అప్హోలరీని పొందుతుంది. ఇది డ్యాష్ బోర్డ్లో కాంట్రాస్ట్ స్టిచింగ్, కలర్ యాక్సెంట్ ద్వారా ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ అంశాలన్నీ కారుకు సంబంధించిన స్పోర్టీ అనుభూతిని జోడించడానికి ఉపయోగించబడ్డాయి. సాంకేతికత వైపు హ్యాచ్బ్యాక్లో 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్ప్లే, ఈఎస్‌సీ ప్రామాణిక ఫీచర్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తుంది. 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వాయిస్-అసిస్టెడ్ సన్రూఫ్ ఉంటాయి. ఈ కారులో ఆరు ఎయిర్ బ్యాగ్లు ఉంటాయి. భవిష్యత్ లో బ్రాండ్ ఈ ఫీచర్లను సాధారణ వేరియంట్లకు ఫార్వార్డ్ చేసే అవకాశం ఉంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్లో 1.2 లీటర్ మూడు సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. దీనిని బ్రాండ్ నెక్సాన్లో ఉపయోగిస్తుంది. ఈ పవర్ యూనిట్ దాని పనితీరులో గరిష్టంగా 120 హెచ్‌పీ శక్తిని, 170 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇండియన్ మార్కెట్లో విక్రయించే ఆల్ట్రోజ్ ఐటర్బో కంటే 10 హెచ్‌పీ, 30 ఎన్ఎమ్ ఎక్కువ. ఈ కారుకు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ చక్రాలకు శక్తిని బదిలీ చేయడానికి 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌ను ఉపయోగిస్తుంది.

# బంగారం కొనే వారికి అలెర్ట్.. ఆ పథకాల్లో పెట్టుబడితో బంగారం కంటే మరిన్ని లాభాలు



భారతదేశంలో బంగారం కొనుగోలు అనేది తారాస్థాయిలో ఉంది. ముఖ్యంగా భారతదేశంలో బంగారంలో పెట్టుబడి అనేది కేవలం మహిళలు ధరించేలా నగల రూపంలోనే చేస్తారు. పెట్టుబడి అంశంలో చాలా మంది పెట్టుబడికి దూరంగా ఉంటారు. ఇప్పటికే అక్షయ తృతీయ వెళ్లి ఐదు రోజులైనా బంగారం షాపుల దగ్గర సందడి కనిపిస్తుంది. అయితే పెట్టుబడి అంశానికి వచ్చేసరికి బంగారం కంటే అధిక రాబడినిచ్చే చాలా పథకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్నమెంట్ గోల్డ్ కొనేవారు తరుగు, మజూరీ విషయంలో చాలా నష్టపోతున్నారు. కాబట్టి బంగారంపై పెట్టుబడి పెట్టే వారికి అందుబాటులో ఉన్న టాప్ పెట్టుబడి పథకాల గురించి వివరాలను తెలుసుకుందాం. రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం విపరీతమైన పెరుగుదలతో పాటు రూపాంతరాన్ని చూసింది. ఇప్పుడు దాని సృష్టి, భద్రత తప్ప మరేమీ కోరుకోని వారు చాలా లాభదాయకమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాల్లో మూలధనం లేదా విలువ పెరుగుదల కచ్చితంగా ముఖ్యమైంది. ప్రాపర్టీ డెవలప్‌మెంట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు సహజంగా జరిగే కారణంగా ఆస్తి విలువల ప్రశంస దాదాపు ఎల్లప్పుడూ పెద్ద నగరాలతో ముడిపడి ఉంటుంది. పెట్టుబడిదారులు పెట్టుబడిపై సానుకూల రాబడిని ఆశించవచ్చు. అద్దె ఆస్తిలో పెట్టుబడి నిస్సందేహంగా ఒక సాధారణ ఆదాయ వనరు కోరుకునే వ్యక్తుల కోసం అద్దె ఆస్తి పెట్టుబడి అత్యంత లాభదాయకమైన అంశం. అయినప్పటికీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇది సరైన నిర్ణయం అయితే మాత్రమే అవుతుంది. మీరు స్థలం, ఆస్తి ధరలు, డెవలపర్ విశ్వసనీయత, దీర్ఘకాలిక రాబడి సంభావ్యత వంటి అన్ని శ్రద్ధలను పూర్తి చేశారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడి భారతదేశంలో పెట్టుబడిదారులకు బంగారం చాలా ఇష్టమైంది. ఇది డైవర్సిఫికేషన్ అవసరమని సూచిస్తుంది. అంతేకాకుండా రిస్క్ అంశాలను తెలుసుకోవడం, పరిగణనలోకి తీసుకోవడం తగిన పెట్టుబడి ఎంపికలు ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్ ప్రత్యామ్నాయంగా మీరు మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలనుకోవచ్చు. ఇది మీ కోసం మీ పెట్టుబడులను నిర్వహించే, మీకు అవసరమైన వైవిధ్యతను అందించే నిపుణుల నైపుణ్యాన్ని పొందేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. విభిన్న మ్యూచువల్ ఫండ్ పథకాలతో మదుపరులు వీటిని ఎంచుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్, ఆశించిన రాబడి రేటుకు అనుగుణంగా సరిపోతాయి. ఫిక్స్ డిపాజిట్లు మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వారు బాండ్లు, ఫిక్స్ డిపాజిట్లు వంటి రుణ సాధనాలలో అధిక స్థిర రాబడిని ఇష్టపడతారు. ఈక్విటీ పెట్టుబడుల కంటే తక్కువ రిస్క్ స్థాయిలు ఉంటాయి.

# వ్యాపారం



## కారు లోన్ రీపేమెంట్ విషయంలో ఇబ్బందిపడుతున్నారా?
## ఈ టిప్స్ పాటిస్తే ఈజీ రీపేమెంట్




కారును కొనుగోలు చేయడం అనేది చాలా మంది జీవితాల్లో ఓ మైలురాయిగా ఉంటుంది. తరచుగా కారు రుణాల ద్వారా సులభతరం చేస్తారు. కారు రుణం తీసుకోవడం సర్వసాధారణమైనప్పటికీ రుణగ్రహీతలు తమ కారు లోన్‌లను ముందుగా చెల్లించడం వల్ల వడ్డీ ఖర్చులను ఆదా చేయడానికి, ఆర్థిక స్వేచ్ఛను త్వరగా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా పరిగణించాలి. ప్రీపేమెంట్ విషయానికి వస్తే చాలా మంది తరచుగా గృహ రుణాల గురించి ఆలోచిస్తారు. కానీ కారు రుణాలు కూడా ముందస్తుగా చెల్లించి మీ మొత్తం ఆర్థికంగా మీరు స్థిరంగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కారు రుణాలను పొందే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే లోన్ రీపేమెంట్ ఈజీ అవుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కారు రుణాలను ముందస్తుగా చెల్లించడానికి అవసరమైన చిట్కాలను ఓ సారి తెలుసుకుందాం. ముందస్తు చెల్లింపు నిబంధనలు ఏదైనా ముందస్తు చెల్లింపు చేయడానికి ముందు ప్రీపేమెంట్ నిబంధనలు, షరతులను అర్థం చేసుకోవడానికి మీ కారు రుణ ఒప్పందాన్ని జాగ్రత్తగా సమీక్షించాలి. కొంతమంది రుణదాతలు ప్రీపేమెంట్ పెనాల్టీలు లేదా ఛార్జీలను విధిస్తారు. ప్రత్యేకించి మీరు లోన్ పదవీకాలం ప్రారంభంలో గణనీయమైన మొత్తాన్ని ముందుగా చెల్లిస్తే ఈ చార్జీల బాదుడు అధికంగా ఉంటుంది. ఈ నిబంధనలను తెలుసుకోవడం వల్ల మీరు ముందస్తు చెల్లింపు వ్యూహాల ఖర్చు ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఆర్థిక పరిస్థితి మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం ద్వారా ప్రీపేమెంట్ కోసం మీకు మిగులు నిధులు అందుబాటులో ఉన్నాయో? లేదో? నిర్ణయించుకోవాలి. కార్ లోన్ ప్రీపేమెంట్ కోసం నిధులను కేటాయించే ముందు అత్యవసర పొదుపులు, ఇతర బకాయిలు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు వంటి అంశాలను పరిగణించాలి. ముందస్తు చెల్లింపు మీ మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయదని నిర్ధారించుకోవాలి. విండ్ ఫాల్స్ ఉపయోగం బోనస్‌లు, పన్ను రీఫండ్స్ లేదా వారసత్వాలు వంటి విండ్‌ఫాల్‌లను స్వీకరిస్తే కారు లోన్ ప్రీపేమెంట్ కోసం కొంత భాగాన్ని కేటాయించవచ్చు. ఊహించని నిధులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం వల్ల మీ లోన్ అసలు, మొత్తం వడ్డీ భారాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి ర్యలు రుణాన్ని వేగంగా చెల్లించడంలో మీకు సహాయపడుతుంది. పాక్షిక ముందస్తు చెల్లింపులు మీ రుణాన్ని పూర్తిగా చెల్లించడం ఎల్లప్పుడూ అవసరం లేదు. మీరు పార్ట్ పేమెంట్ కూడా చేయవచ్చు. తద్వారా పెద్ద రుణ మొత్తాల నుంచి మిమ్మల్ని మీరు విడిపించుకోవచ్చు. పొదుపు వర్సెస్ పెట్టుబడి రాబడి ముందస్తు చెల్లింపుపై నిర్ణయం తీసుకునే ముందు ముందస్తు రుణం మూసివేత నుండి సంభావ్య వడ్డీ పొదుపులను అదే మొత్తాన్ని వేరే చోట పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు సంపాదించగల రాబడితో సరిపోల్చండి. రిస్క్, రాబడి, లిక్విడిటీ ఆధారంగా పెట్టుబడి ఎంపికలను మూల్యాంకనం చేసి మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోండి. రుణదాతతో చర్చలు జరపండి ముందస్తు చెల్లింపు ఎంపికలు, ఏవైనా అనుబంధ ఛార్జీల గురించి చర్చించడానికి మీ రుణదాతతో పరస్పర చర్చలు కొనసాగించడం ఉత్తమం. కొన్ని సందర్భాల్లో, రుణదాతలు ముందస్తు చెల్లింపు ఛార్జీలపై మినహాయింపులు లేదా తగ్గింపులను అందించవచ్చు. ప్రత్యేకించి దీర్ఘకాలిక కస్టమర్‌లు లేదా మంచి రీపేమెంట్ ట్రాక్ రికార్డులు ఉన్నవారికి ఈ చర్యలు దోహదం చేస్తాయి. చర్చలు మొత్తం ముందస్తు చెల్లింపు ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయి.

## పెన్షనర్లకు కేంద్రం గుడ్ న్యూస్.. సమస్యలన్నింటికీ ఒకేచోట పరిష్కారం..



అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికత మనిషికి అన్ని అంశాల్లోనూ మేలు చేస్తోంది. అన్ని రంగాల్లోనూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలోకి రావడంతో వినియోగదారులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు పెన్షనర్లకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ ను ప్రారంభించింది. పెన్షనర్ల అన్ని అవసరాలు, సమస్యలు ఒక్క చోటే పరిష్కారం లభించనుంది. ఇంతకీ ఏంటీ ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్? దీనిలో ఏముంటుంది? దీనితో పెన్షనర్లకు ఒరిగే ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం రండి.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అంటే.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అనేది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్ఫారమ్. పెన్షన్ సేవలను డిజిటలైజ్ చేయడమే ఈ పోర్టల్ లక్ష్యం అని పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ (డీఓపీపీడబ్ల్యూ) వెల్లడించింది. ఇది పింఛనుదారులకు వివిధ పెన్షన్- సంబంధిత సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ ఫేస్ ను అందిస్తుంది. పోర్టల్ ఎలా పనిచేస్తుందంటే.. ఐదు బ్యాంకుల పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను ఒకే విండోలో ఏకీకృతం చేయడం ద్వారా, పోర్టల్ పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ నిర్వహణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ పోర్టల్ ముఖ్య ఫీచర్లను పరిశీలిస్తే.. ఈ పోర్టల్ వల్ల పదవీ విరమణ పొందినవారు తమ నెలవారీ పెన్షన్ స్లిప్పులను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయడానికి, లైఫ్ సర్టిఫికెట్ల స్థితిని తనిఖీ చేయడానికి, ఫారమ్ 16 ను సమర్పించడానికి, చెల్లించిన బకాయిల స్టేట్ మెంట్ లను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన బ్యాంకులతో ఇంటిగ్రేషన్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకుల నుంచి పెన్షన్ పోర్టల్ ను భవిష్య పోర్టల్ తో అనుసంధానించారు. దీని వల్ల పెన్షనర్లకు అదనపు మరింత అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. భవిష్య ప్లాట్ఫారమ్ మేలు..భవిష్య ప్లాట్ఫారమ్ అనేది ఈ పెన్షనర్ల ఇంటిగ్రేటెడ్ పోర్టల్లో అంతర్భాగం. ఇది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు విధానాల ఎండ్-టు-ఎండ్ డిజిటలైజేషన్‌ను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్ఫారమ్ పదవీ విరమణ చేసిన వారి పనిని సులభతరం చేసే అనేక లక్షణాలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్ ఫార్మాట్లో పెన్షన్ చెల్లింపు ఆర్డర్ (పీపీఓ) జారీకి పెన్షన్ ఫారమ్లను ఆన్లైన్లో సమర్పించడాన్ని కలిగి ఉన్న పారదర్శక పెన్షన్ మంజూరు ప్రక్రియ కోసం ప్లాట్ఫారమ్ రూపొందించబడింది. దీని వల్ల పదవీ విరమణ పొందిన వారికి ఎస్ఎంఎస్ లేదా ఈ-మెయిల్ ద్వారా వారిపెన్షన్ మంజూరు పురోగతిపై సకాలంలో నవీకరణలు అందుతాయి. ఈ పోర్టల్లో సీపీఈఎన్జీఆం ఏఎంఎస్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెన్షనర్ల సమస్యలను పరిష్కరిం చేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ.

# స్టార్ కిడ్స్ ఇంబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ



నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి (ఘాసతిటఁలతి) కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

# పవన్‌తో మరోమారు దిల్‌రాజ్ సినిమా



టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు. 'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.

## దూకుడు మీదున్న ధనుష్

ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్ తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్స్ ÷నైల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ఎ÷-లాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు.



# ఓటిటిలోకి మిరాయ్




తేజ సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన ఫాంటసీ అడ్వెంచర్ 'మిరాయ్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఇది అందుబాటులోకి రానున్నట్లు జియో హాట్‌స్టార్ తెలిపింది. కథేంటంటే: సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్ను పడుతుంది. అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక (శ్రియ). మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురుకానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి.

# పుకార్లకు ఫుల్‌స్టాప్

## నిశ్చితార్థం చేసుకున్న గీగోవిందం జంట

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.



## గోపిచంద్ మలినేనితో బాలయ్య సినిమా



వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని మరోసారి కలిసి పని చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కనున్న ఈ సినిమాని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు విజయ దశమి సందర్భంగా ప్రకటించారు. చారిత్రక అంశాలతో ముడిపడిన యాక్షన్ కథతో రూపొందనున్న చిత్రమిది. బాలకృష్ణ ఇందులో మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయని చిత్ర బృందం తెలిపింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇక ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాని డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు దసరా సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాకి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com